



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 23 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 29 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


# రోడ్డున పడుతున్నాం!



## చంద్రబాబుకు 12వేల మంది విజ్ఞప్తి!

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం షాపుల పైన చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏపీలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం షాపులను రద్దు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసిన ప్రభుత్వం, ప్రభుత్వ మద్యం షాపుల స్థానంలో గతంలో లానే రిటైల్ షాపులకు వేలం పాటల ద్వారా అనుమతులను ఇవ్వాలని నిర్ణయించింది. మద్యం షాపులపై చంద్రబాబు నిర్ణయంతో వారికి షాక్ అయితే ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఊహించని షాక్ తగిలింది.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
నూతన మద్యం పాలసీ విధానం ద్వారా 12 వేల మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయి రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికే అనేకమార్లు తమ గురించి ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్న ఉద్యోగులు తాజాగా మరోమారు తమ ఆవేదన తెలియజేశారు. ఎక్సైజ్ కమీషనర్ ను కలిసిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లోని ఉద్యోగులు

**మిగతా 2లో..**

### జమ్ము కాశ్మీర్ ఫలితాలపై మోదీ

# కీలక వ్యాఖ్యలు !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
జమ్ము కాశ్మీర్ ఎన్నికల ఫలితాల పై తొలి సారి ప్రధాని మదీ స్పందించారు. ఎన్నికల ఫలితాల పైన తన అంచనాలను వెల్లడించారు. జమ్ము కాశ్మీర్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న మూడు పార్టీలు కుటుంబ పార్టీలని విమర్శించారు. జమ్ము కాశ్మీర్ లో శాంతి, మార్పు తీసుకొచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కు బీజేపీ మాత్రమే భరోసా ఇవ్వగలదని మోదీ చెప్పుకొచ్చారు.

**విజయం బీజేపీదే :** ప్రధాని మోదీ జమ్ములో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జమ్ము కాశ్మీర్ ప్రజలు శాంతి కోరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అర్బన్ నక్సల్స్ సానుభూతి పరులతో

**మిగతా 2లో..**

### నాగబాబుకు

# కీలక పదవి

## టీడీపీ రాజ్యసభ సభ్యుల ఖరారు..!!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీ నుంచి రాజ్యసభకు ముగ్గురు ఎంపిక కానున్నారు. వైసీపీ నుంచి సిట్టింగ్ సభ్యులు ముగ్గురు రాజీనామా చేసారు. అసెంబ్లీలో ఉన్న

**మిగతా 2లో..**



క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు

**మానసిక ప్రశాంతత కలుగుతుంది**

4

### పవన్‌కు ఏం తెలీదు..

# బాబుకు బుద్ధి లేదు

## ఓ రేంజ్‌లో రెచ్చిపోయిన రోజా, మదురైలో పూజలు



**మధురై :** నగరి మాజీ ఎమ్మెల్యే రోజా రూటే సపరేట్.. తాను ఏది మాట్లాడినా వైరల్ కావాల్సిందే. వైసీపీ లో పదునైన విమర్శలు చేసే ఫైర్ బ్రాండ్ గా రోజాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఏపీలో కూటమి గెలుపు అనంతరం కొంత గప్ చుప్ గా ఉన్న రోజా.. ఒక్కసారిగా

**మిగతా 2లో..**

# బీజేపీతో జగన్ తాడో పేడో..



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
మొన్నటి వరకు ఆ రెండు పార్టీలు దోస్తీ అనుకున్నారు.. ఎన్నికల పుణ్యమా అంటూ ఒక్కసారిగా ఆ వాతావరణం మారింది. ఆ దోస్తీ కాస్త ఆ నాయకుల మధ్య కుస్తీకి దారితీసింది. ఇప్పుడు తిరుమల లడ్డు వివాదం పుణ్యమా అంటూ ఆ రెండు పార్టీల మధ్య వార్ జరగనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంతకు ఆ దోస్తీ చేస్తూ కుస్తీకి పాల్పడ్డ పార్టీలు ఏవో తెలుసా..

**మిగతా 2లో..**

# డిక్లరేషన్ లేకుండా తిరుమల ఎలా వెళ్తావు




## జగన్‌పై హెూంమంత్రి అనిత మాటల తూటాలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత చెలరేగిపోయారు. డిక్లరేషన్ లేకుండా తిరుమల ఎలా వెళ్తావు అంటూ నిలదీశారు. తిరుమల లడ్డూ ఎన్నడూ తినని జగన్ దాని నాణ్యత, రుచి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా

**మిగతా 2లో..**

# టీటీడీకి నూతన ఛైర్మన్, బోర్డు ఎంపిక !



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :**
తిరుమల తిరుపతి దేవస్థానం నూతన బోర్డు ఏర్పాటు పై కసరత్తు ముమ్మరం అయింది. ముందుగా ఛైర్మన్ నియామకం పైన ఒకటి రెండు రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేసే అవకాశం ఉంది. వచ్చే నెల 4వ తేదీ నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ లోగానే ఛైర్మన్ ను ప్రక టించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. బోర్డు సభ్యుల పైన సూత్ర ప్రాయంగా నిర్ణయించారు.

**చంద్రబాబు కసరత్తు :** తిరుమలకు

**మిగతా 2లో..**

### ప్యాలెస్‌లో ఉండే పెద్ద చేపను

# లాగండి

## అన్నకు వైఎస్ షర్మిల ఝలక్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కు ఆయన సొంత చెల్లెలు, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఊహించని షాక్ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ గనుల శాఖలో వేలకోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని, ఈ కేసులో చిన్న చేపలను పట్టుకుని తిమింగలాన్ని వదిలేస్తే ఎలా ? అని వైఎస్ షర్మిల చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చిన్న చేపలను ఆడించే పెద్ద చేపలు ఎక్కడున్నా పట్టుకోవాలని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వాన్ని

**మిగతా 2లో..**

# వెనక్కి తగ్గిన హైడ్రా



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** హైదరాబాద్ చుట్టు పక్కల ఏరియాల్లో ఇప్పుడు ఎవరినోట విన్నా హైడ్రా మాటనే వినిపిస్తోంది. ఏ ఇద్దరు కలుసుకున్నా హైడ్రా గురించే చర్చిస్తున్నారు. ఎవరికీ లొంగకుండా దూసుకెళ్తున్న బుల్డోజర్లు, నేలమట్టం అవుతున్న కట్టడాలపై అంతటా చర్చ నడుస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల నుంచి ఏర్పాటైన హైడ్రా.. పురుడుపోసుకున్నప్పటి నుంచే తన ప్రతాపం చూపిస్తూ వస్తోంది. రాజకీయంగా ఎన్నో సంచనాలకు దారితీసింది. ప్రతిపక్షాల నుంచి

**మిగతా 2లో..**

# కల్తీ నెయ్యి పేరుతో కులమతాలను రెచ్చగొడుతున్న చంద్రబాబు

## డిక్లరేషన్ ఇప్పుడు ఎందుకు సమర్పించాలి... చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగానే లడ్డులో కల్తీ నెయ్యి వినియోగం జరిగింది



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి మాజీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మరియు మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వాడకం జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కులమతాల మధ్య చిచ్చు రేపుతున్నాడని మాజీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మరియు మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి అన్నారు. శనివారం రాజమండ్రి దానవాయిపేట లోని తిరుమల తిరుపతి

**మిగతా 2లో..**



(మొదటిపేజీ తరువాయి)

## రోడ్డున పడుతున్నాం !

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కు తమ గోడును వెళ్ళబోసుకుంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వారు నేడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు పోతే రోడ్డున పడతామని ఆవేదన తాము మద్యం దుకాణాల్లో గత ఐదేళ్లుగా పని చేస్తున్నామని కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను దృష్టిలో ఉంచుకుని ప్రాణాలకు తెగించి ఉద్యోగాలు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన మద్యం పాలసీ ద్వారా 12 వేల మంది ఉద్యోగాలు అర్ధాంతరంగా కోల్పోయి రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని, తమ గతేమిటి అన్నది అర్ధం కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇప్పించండి నూతన మద్యం పాలసీ విధానం పై తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని, తమను కూడా దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని కోరారు..తమలో చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం పొందే వయస్సు అర్హత కూడా కోల్పోయామని కాబట్టి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని తమకి న్యాయం చేయాలని కోరారు.తమకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలకు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుంది దీనిపై ఎక్సైజ్ కమీషనర్ నిషాంత్ కుమార్ స్పందించారని, తమ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వర న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. నారి వీరికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పిస్తుందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటివరకు అయితే వీరి విషయంలో ప్రభుత్వం ఎలాంటి కామెంట్స్ చెయ్యలేదు.

కొత్త మద్యం షాపులు వారికే, మార్గదర్శకాలు – ఫీజు ఖరారు..!!

ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ కు రంగం సిద్దమైంది. ఎక్సైజ్ శాఖ తుది కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు చేస్తోంది. కల్లుగీత వృత్తి కులాల జనాభా ఏయే జిల్లాల్లో ఏ మేరకు ఉన్నారనే అంశంపై ఆరా తీస్తున్నారు. లైసెన్సు ఫీజు పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. నోటిఫికేషన్ ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్‌శాఖ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 340 షాపులు కల్లుగీత వృత్తి దారులకు కేటాయించనున్నారు. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు చేస్తోంది. కల్లుగీత వృత్తి కులాల జనాభా ప్రాతిపదికనే మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ రిజర్వు చేయనుంది.

## కీలక వ్యాఖ్యలు !

నిండిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తో పాటుగా ఎన్సీ, పీడీపీ పార్టీలు రాజ్యాంగానికి శత్రువులుగా అభివర్ణించారు. జమ్ము ప్రజలు ఉగ్రవాదం, వేర్పాటు వాదం లేని ప్రభుత్వం కోరుకుంటున్నారని పేర్కొన్నారు. జమ్ము పిల్లల భవిష్యత్ కు భరోసా ఇచ్చే ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని మోదీ వివరించారు. మూడు పార్టీలతో జమ్ము కాశ్మీర్ ప్రజలు విసిగి పోయారని మోదీ విమర్శించారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలని వారు ఆకాంక్షిస్తున్నారని ప్రధాని అన్నారు.

## కీలక పదవి

సంఖ్య బలం ఆధారంగా మూడు స్థానాలు కూటమికే దక్కనున్నాయి. ఆ ముగ్గురి స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దాని పైన ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఒకటి జనసేన..రెండు టీడీపీకి దక్కనున్నాయి.

**చంద్రబాబు కసరత్తు :** ప్రస్తుతం రాజ్యసభలో టీడీపీకి ప్రాతినిధ్యం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ పరాజయం తరువాత వరుసగా ఆ పార్టీ నేతలు రాజీనామా చేస్తున్నారు. అటు రాజ్యసభలో..ఇటు మండలిలో కూటమి సభ్యుల సంఖ్యా బలం తక్కవగా ఉండటంతో ప్రస్తుతం ఈ రెండు సభల్లోని వైసీపీ సభ్యుల పైన ఫోకస్ చేసారు. అందులో భాగంగా రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, బీదా మస్తాన రావు, మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేసారు. మరో ఎంపీ సైతం త్వరలో రాజీనామా చేస్తారనే ప్రచారం సాగుతోంది.

**మెగాబ్రదర్‌కు ఖరారు :** ఈ మగ్గురూ బీసీ వర్గానికి చెందిన వారే. అయితే, తిరిగి నియామకం పైన మాత్రం చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఒక స్థానం జనసేనకు ఖాయమైనట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మెగా బ్రదర్ నాగబాబుకు ఈ సీటు ఇవ్వాలని డిసైడ్ అయినట్లు సమాచారం. తాజాగా జరిగిన ఎన్నికల్లో నాగబాబును తొలుత అనకాపల్లి నుంచి పోటీ చేయించాలని భావించారు. ఆ స్థానం బీజేపీకి దక్కటంతో నాగబాబు పోటీ నుంచి తప్పుకున్నారు. నాటి ఒప్పందంలో భాగంగా నాగబాబుకు ఇప్పుడు రాజ్యసభ ఖాయంగా కనిపిస్తోంది.

**టీడీపీ నుంచి :** ఇక, టీడీపీ నుంచి పలువురు రాజ్యసభ సీట్ల కోసం పోటీ పడుతున్నారు. టీడీపీకి రెండు స్థానాలు దక్కితే మాజీ ఎంపీ గల్లా జయదేవ్ పేరు ఒక స్థానానికి ఖాయంగా కనిపిస్తోంది.

## బాబుకు బుద్ధి లేదు

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యంగా.. రోజా మళ్లీ ఫైర్ బ్రాండ్ అవతారమెత్తారు. ఆమె చేసిన విమర్శలపై టీడీపీ నేతలు గరంగరం కాగా.. సోషల్ మీడియాలో రోజాపై నెటిజన్లు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవల తిరుమల లడ్డు తయారీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ వివాదం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఆ కల్తీ నెయ్యి పాపం వైసీపీదే అంటూ సాక్షాత్తు సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇక అప్పటి నుండి మొదలైన వివాదం నేటికీ పలు మలుపులు తిరుగుతోంది. కాగా కల్తీ నెయ్యి వివాదంలో టీడీపీ ఎదురుదాడిని తట్టుకునేందుకు.. వైసీపీ సైతం పాప ప్రక్షాళన పేరిట రాష్ట్రంలోని అన్ని ఆలయాలలో ప్రత్యేక పూజలు చేయాలని తమ నాయకులకు, కార్యకర్తలకు ఆదేశాలు ఇచ్చింది. ఆ మేరకు వైసీపీ క్యాడర్ సైతం పూజలలో పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే మీ అందరిదీ ఒక దారి.. నా దారి రహదారి అనే రీతిలో మాజీ మంత్రి రోజా మాత్రం మధురైలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతటితో ఆగక అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్ లపై ఘాటు విమర్శలు చేశారు. పక్క రాష్ట్రానికి వెళ్ళి జగన్ ఆదేశాలు పాటించిన రోజా ఏమన్నారంటే.. రాజకీయాల కోసం కలియుగ వైకుంఠం శ్రీశ్రీనివాసుడిని టీడీపీ కూటమి ప్రభుత్వం అప్రతిష్ట పాలు చేస్తుందన్నారు. అసలు దేవుడిపై భక్తి ఉంటే నెయ్యి కల్తీ వివాదంపై విచారణ జరిపి, తప్పు చేసిన వారిని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా రోజా చేసిన విమర్శలపై టీడీపీ సోషల్ మీడియా ఎదురుదాడికి దిగింది.

## బీజేపీతో జగన్ తాడో పేడో..

వైసీపీ, బీజేపీ. ఎన్నికల సమయంలో బీజేపీతో ఉన్న జనసేనకు తోడు టీడీపీ సైతం కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. అప్పటి వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో కొంత మైత్రి కొనసాగించింది వైసీపీ. ఇక మూడు పార్టీలు కూటమి కాగానే వైసీపీ సైడ్ అయ్యింది. ఎన్నికలలో కూటమి విజయాన్ని అందుకుంది. సింహం సింగిల్ అన్న వైసీపీ ఘోర ఓటమి చవి చూసింది. ప్రస్తుతం తిరుమల లడ్డులో వినియోగించిన నెయ్యి వివాదం పుణ్యమా అంటూ ఇప్పటికే టిడిపి, జనసేనలు కలిసి వైసీపీపై ఘాటు విమర్శలు చేశాయి. వైసీపీ సైతం ఎదురుదాడికి దిగి విమర్శలను తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. ఈ నేపథ్యంలో తన ప్రభుత్వ హయాంలో తిరుమలకు సరాఫరా చేసే నెయ్యి కల్తీ అయిందంటూ విమర్శలు రాగా.. మాజీ సీఎం జగన్ తాను తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకుంటానని ప్రకటన జారీ చేశారు. ఇక అంతే డిక్లరేషన్ వివాదం తెర మీదికి వచ్చింది. డిక్లరేషన్ పై సంతకం చేసిన ఆనంతరమే జగన్ తిరుమల శ్రీవారిని దర్శించాలన్న డిమాండ్ ను కూటమి పార్టీలు వినిపించాయి. తెలంగాణ బీజేపీ నాయకురాలు మాధవీలత అయితే ఏకంగా జగన్ రానున్న రోజే తిరుమలకు చేరుకొని, వైసీపీని ఘాటుగా విమర్శించారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా వైయస్ జగన్ తన పర్యటన రద్దు చేసుకొని మీడియా సమావేశంను నిర్వహించారు. ఇక్కడే గత సమావేశాలకు భిన్నంగా జగన్.. బీజేపీపై సైతం విమర్శలు చేశారు. సాధారణంగా టీడీపీ, జనసేన పార్టీలపైనే విమర్శలు గుప్పించే జగన్, ఈసారి బీజేపీని కూడా కలిపి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన పర్యటనను అడ్డుకొనేందుకు టీడీపీ, జనసేన ప్రయత్నం చేశాయని, బీజేపీ అయితే పక్క రాష్ట్ర నేతలను కూడా రంగంలోకి దించిందని ఆరోపించారు. ఈ ఒక్క మాట జగన్ పై బీజేపీ శ్రేణుల కోపానికి కారణం అయిందని చెప్పవచ్చు. మొన్నటి వరకు బీజేపీని ఒక్క మాట అనని వైయస్ జగన్.. విమర్శలు చేయడం సంచలనంగా మారింది. ఇక బీజేపీ వర్సెస్ వైసీపీ వార్ ప్రారంభం కానుందనే వాదనను రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

## డిక్లరేషన్ లేకుండా తిరుమల ఎలా వెళ్తావు

ఉందన్నారు. ఎస్ నేను హిందువును. నేను ధైర్యంగా చెప్తున్నా. నాలాగా నువ్వు చెప్పగలవా అంటూ ఛాలెంజ్ చేశారు. ఒక దళితురాలినైన నన్నే నువ్వు ఒకనాడు తిరుమల వెళ్లనివ్వలేదని ఆమె గుర్తు చేస్తుకున్నారు. నువ్వు ఎన్ని కుట్రలు చేసినా వెంకటేశ్వరస్వామికి నన్ను దూరం చేయగలిగావా అంటూ అనిత విరుచుకుపడ్డారు.

**సంతకం అడిగితే పారిపోయాడు :** డిక్లరేషన్ మీద సంతకం పెట్టవయ్యా జగన్ అంటే పారిపోయి ఇంట్లో కూర్చున్నారని, అలాంటి నీకు దీనిపై మాట్లాడే అర్హత లేదన్నారు. ఇక జగన్ దళితులను ఈ వివాదంలోకి లాగడంపైనా అనిత మండిపడ్డారు. దళితులు అంటే అంత చిన్నచూపు ఏంటని, దళితులు గుళ్లకు వెళ్లట్లేదా అని నిలదీశారు. నీకో విషయం తెలుసో లేదో కానీ టీటీడీలో డిప్యూటీ ఈఓ ర్యాంకులో చాలా మంది దళితులున్నారని, కావాలంటే ఓసారి చెక్ చేసుకోవాలన్నారు.

**మానవత్వం అంటే సిగ్గు అనిపిస్తోంది :** మీ నోటి వెంట మానవత్వం అనే పదం పలికితే ఆ పదమే సిగ్గుపడుతుందయ్యా జగన్మోహన్ రెడ్డి అంటూ వ్యంగస్త్రాలు సంధించారు. ఈ మాటలు చెప్పే ముందు దిల్లీలో వైఎస్ సునీత, గల్లీలో వైఎస్ షర్మిలలు ఎంతో ఇబ్బందులు పడుతున్న సంగతి తెలియదా అన్నారు. అలాంటి నువ్వు మానవత్వం గురించి మాట్లాడాతవా అంటూ ఫైర్ అయ్యారు.

**దేశ బహిష్కరణ చేయాల్సిందే :** గత ఐదేళ్లు చక్కగా సంపాదించి విదేశాల్లో దాచుకున్నావని, ఐదేళ్లు సీఎంగా ఏపీని పాలించిన వ్యక్తిగా ఇదేం దేశం అంటున్నావంటే నిన్ను దేశ బహిష్కరణ కాకుంటే ఇంకేం చేయాలని ప్రశ్నించారు. మాట మాట్లాడితే ఇదేం దేశం, ఇదేం మతం అని జగన్ అంటున్నారని, అందుకే ఆయన్ను దేశ బహిష్కరణ చేయాలన్నారు. అఫ్ కోర్స్ ఎలాగూ దేశం విడిచి వెళ్లాలని నిర్ణయించుకున్నందునే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని అనిత అనుమానపడ్డారు.

**అంతటి వాళ్లే సంతకాలు పెట్టారు :** ఇక తిరుమలలో దర్శనానికి ముందు డిక్లరేషన్ తప్పనిసరని, అయితే అబ్దుల్ కలాం, సోనియా గాంధీ, షారుక్ ఖాన్ లాంటి వాళ్లే స్వామివారికి డిక్లరేషన్ సమర్పించి దర్శనానికి వెళ్లారని ఆమె గుర్తు చేశారు.

## టీటీడీకి నూతన ఛైర్మన్,

నూతన పాలక వర్గం ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబుకు పరీక్షగా మారుతోంది. తిరుమలలో లడ్డూ వివాదం తరువాత ఏ నిర్ణయం తీసుకున్నా ఆచి తూచి వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందులో భాగంగా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీటీడీకి నూతన పాలక మండలిని ఏర్పాటు చేయాల్సి ఉంది. అధికారంలోకి వచ్చి నాలుగో నెల గడుస్తున్నా ఇంకా టీటీడీకి పాలక మండలి ఏర్పాటు చేయలేదు. ఇప్పటికే టీటీడీ ఛైర్మన్ గా పలువురి పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. వచ్చే నెల 4వ తేదీ నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బోర్డులో అవకాశం కోసం పెద్ద ఎత్తున కసరత్తు చేయాల్సి ఉంటుంది. కేంద్రంతో పాటుగా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి అవకాశం ఇవ్వాలి. దీంతో, చంద్రబాబు ఎవరిని నియిమించినా ఎలాంటి వివాదాలు..విమర్శలకు తావు లేని వారికి ఇవ్వాలని భావిస్తున్నారు. దీంతో..ముందుగా బ్రహ్మోత్సవాల లోగా ఛైర్మన్ నియామకం పైన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. పలువురి పేర్లు పరిశీలించిన తరువాత తుది రేసులో ఇద్దరి పేర్లు పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం.

## ప్యాలెస్‌లో ఉండే పెద్ద చేపను

వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ జీటీ నిబంధనలను తుంగలో తొక్కేసి పలు కంపెనీలకు గనులు, ఇసుక కాంట్రాక్టర్లు కట్టబెట్టాలని వైఎస్ షర్మిల ఆరోపించారు. సుమారు రూ. 2,566 కోట్లు దోపిడీకి పాల్పడిన ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డిని విచారం చేస్తే ఆయన వెనుక ఆడించిన నాయకుల పూర్తి వివరాలను, వాస్తవాలు బయటకు లాగాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వెంకటరెడ్డి లాంటి చిన్న చేపల వెనక ఓ పెద్ద తిమింగలం ఉందని, ఆ తిమింగలం ఏదో, దాని పేరు ఏమిటో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని వైఎస్ షర్మిల వ్యగంగా అన్నారు. ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి అసలు తీగ లాగితే ఆయన వెనుక ఉన్న డొంకలు మొత్తం కదులుతాయని, ఆ కోణంలో ఏసీబీ దర్యాప్తు అధికారులు దృష్టి పెట్టాలని వైఎస్ షర్మిల చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కేసును ఏసీబీ అధికారులతో కాకుండా సీబీఐతో దర్యాప్తు జరిపించాలని, ఆంధ్రప్రదేశ్ లో సహజ వనరులను కొల్లగొట్టిన వారు ఎవరైనా సరే వారిని కట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వెంకటరెడ్డి ఓ చిన్న చేపని, ఆయన వెనుక ఉన్న పెద్ద తిమింగలం ఉందని, ఆ తిమింగలం ఏ ప్యాలెస్ లో దాక్కున్నా దానిని బయటకు లాగాలని వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ లో సహజ వనరులను లూటీ చేశారని, ప్రభుత్వ ఖజానాకు రావలసిన సొమ్ము ప్యాలెస్ లోకి వెళ్లిపోయిందని, వైఎస్ షర్మిల గత వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి అరెస్టు అయిన తర్వాత ఆయన పేరు చెప్పి గత వైసీపీ ప్రభుత్వం పైన, పరోక్షంగా సొంత అన్న జగన్ పైన మొదటిసారి షర్మిల మీడియా ముందు సంచలన ఆరోపణ చేయడం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయ్యింది.

## వెనక్కి తగ్గిన హైడ్రా

విమర్శలు వస్తున్నా ఎక్కడా తగ్గకుండా అక్రమ కట్టడాల భరతం పడుతూ సాగుతోంది. చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి వెలిసిన అక్రమ కట్టాలను హైడ్రా గుర్తించి వాటిని నేలమట్టం చేస్తోంది. ఇప్పటివరకు వందలాది సంఖ్యలో కట్టడాలను నేలమట్టం చేయగా.. వంద ఎకరాలకు పైగా విలువైన భూములను ప్రభుత్వానికి స్వాధీనం చేసింది. ఈ నెల మొదటి వారంలో హైడ్రా ఇచ్చిన నివేదిక ప్రకారం 23 ప్రాంతాల్లో 262 అనధికారిక కట్టడాలను కూల్చివేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇన్నాళ్లు దూకుడుగా వ్యవహరించిన హైడ్రా ఒక్కసారిగా వెనుకడుగు వేసిందా..? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. హైడ్రా కార్యకలాపాలకు చాలా వరకు మద్దతు తెలుపుతున్నా.. కొంత మంది పేదల నుంచి మాత్రం వ్యతిరేకత తప్పడం లేదు. కోట్లు కుమ్మరించి కొనుగోలు చేసిన ఆస్తులు నేలమట్టం అవుతుండడంతో భరించలేకపోతున్నారు. రోదిస్తూ హైడ్రాపై శాపనార్థాలు పెడుతున్నారు. అధికారులను వదిలి పేదలను కష్టాల పాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. దీనికితోడు నిన్న కూకట్‌పల్లిలోని యాదవ బస్తీలో గుర్రాంపల్లి బుచమ్మ అనే మహిళ హైడ్రాకు భయపడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా ప్రచారం జరిగింది. దానిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. వారికి ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని ఆయన చెప్పారు. అయితే.. అటు మహిళ ఆత్మహత్య చేసుకోవడం.. ఇటు మూసీ పరిధిలో బాధితుల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతుండడంతో హైడ్రా తన కార్యకలాపాలకు బ్రేక్ వేసినట్లుగా తెలుస్తోంది. అందులోభాగంగా ఇవ్వాళ్లి కూల్చివేతల కార్యక్రమాన్ని నిలిపివేసినట్లు సమాచారం. మూసీ ప్రక్షాళన కోసం అక్కడి ఇళ్లను కూల్చేందుకు ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను సైతం ఇస్తామని చెప్పింది. దాంతో అక్కడ కూల్చివేతల కార్యక్రమం ఈ రోజు నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. కానీ.. అక్కడి బాధితుల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో ఈ రోజుకు తాత్కాలికంగా బ్రేక్ నిచ్చిన హైడ్రా.. రేపటి నుంచి ఎలా ముందుకు వెళ్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. మూసీ బాధితుల నిరసనలు తట్టుకొని కూల్చివేతలు చేపడుతుందా..? మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్నే తాత్కాలికంగా వాయిదా వేస్తారా..? అనేది ప్రశ్నగా మిగిలింది.

## ప్రతి ఒక్కరు వినియోగదారుల చట్టాలను తెలుసుకోవాలి

### జిల్లా ధరలు నియంత్రణ కమిటీ సభ్యులు గొట్టిముక్కల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టాలను తెలుసుకోవాలని, తద్వారా హక్కులను సాధించుకోవచ్చునని జిల్లా ధరలు నియంత్రణ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు పేర్కొన్నారు.శనివారం రాజమహేంద్రవరం వై జంక్షన్ లోని రైతుబజార్ లో కన్స్యూమర్ వాయిస్ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. విజిలెన్స్ కమిటీ సభ్యుడు ధర్నాలకోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో గొట్టిముక్కల అనంతరావు మాట్లాడుతూ 2019 వినియోగదారుల చట్టంలో వినియోగదారునికి మేలు కలిగే విధంగా అనేక చట్టాలను పొందుపరచడం జరిగిందన్నారు. ముఖ్యంగా నష్టపరిహారం, సత్వర న్యాయం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్ సి హెచ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వినియోగదారుల సమస్యలను అందులో ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, ఫిర్యాదులు ఉంటే వారి దృష్టికి తీసుకువెళ్తామని అనంతరావు అన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యుడు ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పిన విధంగా వ్యాపారస్తునికి వినియోగదారుడు దైవమని, వ్యాపారస్తులు వినియోగదారులతో ఎప్పుడు స్నేహపూర్వకంగా మేలగాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రోజియా, అధిక సంఖ్యలో రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న కందిపప్పును పరిశీలించారు,దుకాణాలకు పలు సూచనలు చేశారు.

## కల్తీ నెయ్యి పేరుతో కులమతాలను

దేవస్థానం కళ్యాణ మండపం ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది రోజులుగా దేవుడిని రాజకీయాల్లోకి లాగారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పంపిణీ చేసే ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కులమతాల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్ 12వ తేదీన నెయ్యి సప్లై చేయడం మొదలు పెట్టారని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక నిబంధన ప్రకారం నెయ్యి ట్యాంకర్లను తనిఖీలు చేసి లడ్డులో వినియోగిస్తారని తెలిపారు. జులై 12వ తేదీన నాలుగు ట్యాంకర్లు లో కల్తీ జరిగినట్లు నిర్ధారణ కావడంతో వాటిని వెనక్కి పంపారని తెలిపారు.జూలై 17న టెస్టులకు పంపితే జూలై 23 న కల్తీ జరిగినట్లు రిపోర్టులు వచ్చాయి అప్పుడు వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.నిజంగానే కల్తీ జరిగితే జులై 24వ తేదీన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి కదా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీకి సప్లై చేసే నెయ్యి టెండర్లు 6 నెలలకు ఒకసారి కాల్ ఫర్ చేస్తారని తెలిపారని వివరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత 15 సార్లు నెయ్యి రిజెక్ట్ అయిందని, అలాగే జగన్ పాలనలో కూడా 18 సార్లు నెయ్యి కల్తీ చేయడం వాటిని రిజెక్ట్ చేశారని తెలిపారు. కుల మతాల మధ్య చిచ్చు రేపేందుకే కుట్రచేసి తిరుపతి ప్రసాదంలో కల్తీ జరిగినట్లు ఆరోపిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల పాలన పై ప్రజలలో అసంతృప్తి ఉందని దానిని కప్పిపుచ్చుకునేందుకు తిరుపతి లడ్డు వివాదం తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో తిరుమల తిరుపతి దేవస్థానం సందర్శించారని, అలాగే సీఎంగా బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించినప్పుడు లేని డిక్లరేషన్ ఇప్పుడు ఎందుకు సమర్పించాలని ప్రశ్నించారు. దేవుడిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి కులమతాల మధ్య చిచ్చు రేపి మత ఘర్షణ సృష్టించడం తగదని అన్నారు. టీటీడీ లడ్డు కల్తీ వ్యవహారంపై సి.బి.ఐ ఎంక్వైరీ మరియు జ్యూడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు ఇంచార్జ్ రఫిక్ (గౌస్),46వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చోడిశెట్టి పల్లం రాజు, బీసీ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్, రాజమండ్రి సిటీ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె షరీఫ్, 45వ వార్డు వైఎస్ఆర్సిపి ఎస్సి యువ నాయకులు టైసన్, 30వ వార్డ్ వైయస్సార్సీపి ఎస్సీ యువ నాయకులు కాటం సంజయ్ కాంత్ (షాన్),రాజమండ్రి రూరల్ ఇండస్ట్రియల్ కాలనీ రజిక నాయకులు ధర్మవరపు రమణ, రాజమండ్రి రూరల్ బొమ్మూరు వైఎస్ఆర్సిపి నాయకులు తోడేటి రాహుల్, మోషే,నాని,మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి 48 వ వార్డు పండు నాని, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలుపై అత్యాచార నిందుతుడికి 10 ఏళ్ళు జైలు శిక్ష





రాయవరం విశ్వం వాయిస్ న్యూస్ :-రాయవరం పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ అయిన 85 సంవత్సరాల వృద్దురాలుపై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి 8వ కోర్ట్ కమ్ క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ కోర్ట్ రాజమండ్రి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. మండపేట రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పి. దొరరాజు తెలిపిన వివరాల ప్రకారం రాయవరం మండలం, రాయవరం గ్రామంలో పొలమ్మ పుట్ట వద్ద బాదితురాలు రెండు పోర్షన్ రేకుల షెడ్డులో నివాసం ఉంటుంది. 07.02.2023 తేదిన తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో బాదితురాలు ఇంట్లో ఒంటరిగా వుండగా చంద్రిక రైస్ మిల్ లా క్లినర్‌గా పనిచేసే నొక్కు వెంకటరమణ అనే అసామి బాదితురాలు ఇంట్లోకి చొరబడి అత్యాచారం చేసినట్లు, ఆసమయంలో బాదితురాలు అరవగా, ప్రక్క ఇంటి రేలంగి నాగేశ్వరరావు అతని భార్య వెళ్ళి నిందితుడు పట్టుకొని రాయవరం పోలీస్ స్టేషన్‌లో 07.02.2023 న పిర్యాదు ఇచ్చారు. నిందితుడు నొక్కు వెంకటరమణ పై అప్పటి స్టేషన్ ఎస్ఐ పి.వీర సత్య సూర్య నాగ సురేష్ సిఆర్ నెంబర్ 40/2022 యు/ఎస్448, 376(1) (2)(ఎన్) ఐపీసీ గా కేసు నమోదు చేయగా,అప్పటి సిఐ ఎస్.గౌరీశంకర్ దర్యాప్తు చేసి,ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపడం జరిగింది.8వ కోర్ట్ కమ్ క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ కోర్ట్,రాజమండ్రి వారు కోర్ట్ లో ట్రయిల్ జరుగగా,పిపి మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రొసీక్యూషన్ తరుపు వాదనలు వినిపించగా, వాదోపవాదనల అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి బి.బెన్నయ్య నాయుడు నిందితుడుకి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5 వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కొనసిమ జిల్లా ఎస్పీ బి.క్రిష్ణారావు ఐపిఎస్ మహిళల పైన అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,చట్ట పరమైన చర్యలు కఠినముగా ఉంటాయి అని హెచ్చరించారు.ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన అప్పటి స్టేషన్ ఎస్ఐ పి.వీర సత్య సూర్య నాగ సురేష్,అప్పటి సిఐ ఎస్.గౌరీశంకర్ మరియు పి.శివ గణేష్ లను ట్రయల్ నందు కృషి చేసిన ప్రస్తుత సిఐ పి.దొరరాజు,ఎస్ఐ పి.బుజ్జిబాబు మరియు సిబ్బందిని గౌరవ ఎస్పి బి.క్రిష్ణారావు ఐపిఎస్ అభినందించినారు.

# ఎడిటర్ వాయిస్


## పొలిటికల్ ఎన్‌కౌంటర్

మహారాష్ట్రలోని థానేజిల్లా బద్లాపూర్ స్కూల్లో ఇద్దరు పిల్లలపై లైంగికదాడిచేసిన అక్షయ్ షిండే సోమవారం ఎదురుకాల్పుల్లో మరణించడంమీద ముంబై హైకోర్టు బుధవారం అనేక అనుమానాలు వ్యక్తంచేసింది. ఏమాత్రం నమ్మదగ్గట్టుగా లేదనీ, ఓ కట్టుకథలాగా కనిపిస్తున్నదని ఆక్షేపించింది. పాఠశాలలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనకు సంబంధించి ఒకపక్క విచారణ జరుగుతూండగా, నిందితుడిమీద అతని మొదటిభార్య పెట్టిన కేసులో ప్రశ్నించడానికి పోలీసులు సిద్ధమైనారు. తలోజా జైల్లో ఉన్న అతడిని బద్లాపూర్ తీసుకుపోతుండగా, మార్గ మధ్యంలో అక్షయ్ షిండే తప్పించుకొనే ప్రయత్నంలో ఒక పోలీసునుంచి తుపాకీ లాక్కొంటే మరో పోలీసు అధికారి కాల్పులు జరిపాడు, దీంతో నిందితుడు మరణించాడు. ఈ ఎన్‌కౌంటర్ మీద ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు అయినా నిజాయితీగా జరిగేట్టు చూడాలని కోర్టు వ్యాఖ్యానించింది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరొందిన సంజయ్‌షిండే అనే పోలీసు అధికారి చేతిలో అక్షయ్‌షిండే అనే ఈ నిందితుడు మరణించినట్టుగా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే చేసిన ప్రకటన రాజకీయంగా కూడా అగ్గిరాజేసింది. ఇది బూటకపు ఎన్ కౌంటర్ అని విపక్షాలు వ్యాఖ్యానించినందుకు ఒక పాపిని వెనకేసుకొస్తున్న పాపం మీకు తగులుతుందని బీజేపీ నాయకులు శపిస్తున్నారు. బద్లాపూర్ ఘాతుకం మహారాష్ట్రనే కాదు, యావత్ దేశాన్ని నిర్ఘాంతపరచింది. ఆస్పత్రుల్లో మహిళా వైద్యులకు భద్రత లేదని, రక్షణకరువై వారు నిస్సహాయంగా అత్యాచారాలకు గురికావాల్సి వస్తున్నదని పశ్చిమబెంగాల్ ఉదంతం గుర్తుచేసిన తరు ణంలోనే, అభంశుభం తెలియని పిల్లలకు చివరకు అక్షరాలు దిద్దేచోటకూడా రక్షణలేకుండా పోయిందని బద్లాపూర్ ఘటన హెచ్చ రించింది. బెంగాల్ అత్యాచార ఘట నమీద వీరోచితమైన పోరాటం సాగిస్తున్న బీజేపీని బద్లాపూర్ ఆత్మరక్షణలోకి నెట్టేసింది. వంద లాదిమంది వీధుల్లోకి వచ్చి ఆగ్రహావేశాలతో ఊగిపోయారు. రైళ్ళరాకపోకలను నిలిపివేశారు, విధ్వంసకాండకు పాల్పడ్డారు. అరెస్టులు, సస్పెన్షన్లు, సిట్ ఏర్పాటు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు విచారణ ఇత్యాదివి ప్రకటించి, సీనియర్ న్యాయవాది ఉజ్వల్ నికమ్‌ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించినప్పటికీ, ఈ ఉదంతం తమకు రాజకీయంగా తీవ్ర నష్టం చేస్తుందన్న భయం పాలకులకు లేకపోలేదు. ఈ నేపథ్యంలో నిందితుడి ఎన్‌కౌంటర్‌ను మిగతా రాజకీయపక్షాలు అనుమానించడం, ప్రశ్నించడం సహజం. కేసు దర్యాప్తు, విచారణ కొనసాగినంత కాలం, మీడి యాలో ఆ వార్తలు వినబ డుతున్నంత వరకూ సదరు ఘోరం ప్రజలకు గుర్తు కొస్తూనే ఉంటుంది కనుక అధి కారపక్షానికి ఆ మేరకు నష్టం తప్పదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జక్కంపూడి రాజాని కలిసి శుభాకాంక్షలు తెలిపిన షేక్ సమీరా బేగం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆనంద్ రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లాలో నూతన అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణని మరియు జక్కంపూడి రాజాని మహిళా మండలి జిల్లా ప్రెసిడెంట్ షేక్ సమీరా బేగం పూలబొకే సమర్పించి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ని ప్రభుత్వం ఆదుకోవాలి

**భవన నిర్మాణ కార్మికులలో ప్రమాదకరమైన వృత్తి ఎలక్ట్రికల్ వర్క్ - కనీస కుటుంబం భద్రత కల్పించేలా భరోసా ఇవ్వాలి**



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** ప్రజాక్రాంతి ప్రెవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ యూనియన్ డివి కృష్ణ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో స్థానిక చెలికాని రామారావు భవనంలో కోనసీమ జిల్లా ప్రెవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి జిల్లా అధ్యక్షులు కట్టా సూర్యనారాయణ మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులులో అతి భయంకరమైన వృతి ఎలక్ట్రికల్ అని అన్నారు. గత ప్రభుత్వంలో అనేక వివిద రకాల కార్మికులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన సందర్భాలు వున్నాయి. అయితే ప్రెవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ కి ఈ విధమైన పథకాలు లేవు అని తెలియజేసారు. ప్రెవేట్ ఎలక్ట్రికల్ బోర్డు అనేది లేకుండా చేయటమే కా కుండా డబ్బులు కూడా దారి మా లిం చడం జరిగిందని వివరించారు. ఇప్పు డున్న కూటమి ప్రభుత్వం ప్రెవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ కి భరోసా కల్పించేలా మరియు లేబర్ ఆఫీస్ నుండి వచ్చే ఐడి కార్డ్స్,పని సమయంలో వర్కర్స్ ప్రమా దాలు జరిగినా లేక మర ణించినా ప్రభు త్వం నుండి అ కుటుంబానికి ఆదుకొనే విధాముగా నిర్ణ యాలు తీసుకో వాలని ప్రభుత్వానికి వినతి చేశారు. రామ చంద్రపురం పట్టణ ప్రజాక్రాంతి ప్రవేట్ యూనియన్ అసో సియేషన్ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ రామచంద్రపురంలో గౌరవ డాక్టర్ స్టాలిన్ భవనంలో ప్రతి నెల మొదటి మంగళ వారం సమావేశం నిర్వహించడం కోసం ఉచితంగా ఇస్తున్నారని అందుకు డాక్టర్ స్టాలిన్ కి ధన్యవాదములు తెలియ జేసారు. ప్రెవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ కి ఒక భవనం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ద్రుష్టికి తీసుకెళ్లడం జరిగిందని అందుకు అయన సానుకూలంగా స్పం దించి స్థలం సూడాలని అధికారులుకు ఆదేశించారని అన్నారు. అందుకు ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కు ప్రెవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ తరుపున కృతజ్ఞతలు తెలియ జేసారు.

ఈ సమా వేశంలో కోనసీమ జిల్లా ప్రెవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ నాయకులు, ప్రజాక్రాంతి ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్స్ అండ్ రివెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రామచంద్రపురం అధ్యక్షులు డివి కృష్ణ వైస్ ప్రెసిడెంట్ మాడ సత్య నారాయణ జాయింట్ సెక్రెటరీ బల్ల శ్రీధర్ నెంబర్లు బలుమూరి సతీష్ చెల్లూరి శేఖర్ పాల్గొన్నారు.

## ఉండేశ్వరపురంలో వరల్డ్ రాబిస్ డే సందర్భంగా
# జాతీయ రాబిస్ నిరోధక కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ రాబిస్ నిరోధక కార్యక్రమం జరిగింది. జంతువుల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించే అవకాశం ఉన్నప్పటికీ వాటి నుంచి బయట పడలేక పోతున్నామని శునకాల దాడుల బారిన పడి రాబిస్ వ్యాధి సోకి ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ దశలో రాబిస్ గురించి, కుక్కకాటుకు గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య సిబ్బంది తెలియజేశారు. వ్యాధి ఉన్న కుక్క కరిస్తే మనిషికి ప్రాణం పోతుందని, రెండు నుండి మూడు వారాల లోపు చని పోయే ప్రమాదం ఉందని, కుక్క కాటు గాయాలకు త్వరగా టీకా తీసుకోవాలని ముఖ్యంగా యాంటీ రేబిస్ టీకా తీసుకోవాలని వైద్య సిబ్బంది తెలియజేశారు. అనంతరం వైద్య సిబ్బంది, గ్రామస్తులు కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఎస్ కె. మౌనిక,ఏ ఎన్ ఎం ఎం. పద్మ, ఆశాలు డి.విజయ, వి.రాణి,బి.వి.ఎల్ కుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లి పాలును మించిన ఆహారం మరొకటి లేదు

**గర్భిణీ బాలింతలు, అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**కూటమి నాయకులు ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు**
**గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి**
**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు**





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గర్భిణీ బాలింతలు, అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరం లో మండపేట ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.గజలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు అధ్యక్షతన పోషణ మాసో త్సవాలలో భాగంగా గ్రామ ంలోని శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ మండ పంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వుండవిల్లి రాంబాబు మరియు పలువురు మాట్లాడుతూ తల్లి పాలును మించిన ఆహారం మరొకటి లేదని, తల్లి పాల వల్ల పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్క తల్లి మూర్రిపాలు పట్టించాలని, గర్భిణీ బాలిం తలు, అంగ న్వాడి కేంద్రంలో అం దించే పౌష్టికాహారాన్ని పొందాలన్నారు. ఆరోగ్య విషయాలపై ఎప్పటికప్పుడు వైద్యాధికారి తో పాటు, ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లోనూ చిన్నారుల నుంచి గర్భిణులు, బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తోందని గర్భిణిగా ఉన్న సమయం నుంచి బిడ్డ పుట్టేవరకు టీకాలు ఇవ్వడం, కాన్పు జరిగేంత వరకు ఎన్నో సేవలందిస్తున్నట్లు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న వెంటనే వారికి పౌష్టికాహారం అందించడంతో పాటు కావాల్సిన సదుపాయాలు సైతం సమకూరుస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం చిరు ధాన్యాలు, ఆకుకూరలు కాయగూరలు, పౌష్టికా హారంతో తయారు చేసి ప్రదర్శనగా ఉంచిన వంటకాలను విచ్చేసిన అధికారులు అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండపేట ఐసిడిఎస్ సిడిపిఓ ఏ గజలక్ష్మి, రాయవరం అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ వి విష్ణుకుమారి, తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు, జనసేన సీనియర్ నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావు (చిన్ని), కూటమి నాయకులు దేవిశెట్టి కరుణ, బేరా దుర్గాప్రసాద్, తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుగుబంట్ల గోపికృష్ణ, చల్లా సత్యనారాయణ, నూలు సత్యనారాయణ, ఇందు గుమిల్లి అరుణ్, నేతల సురేష్, కేతా శ్రీను, మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ, మండల అడ్మినిస్ట్రేటివ్ అధికారి డి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ ధనలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి ఎం.స్వాతికిరణ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మండలంలోని అంగన్వాడీలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు అపవిత్రం

**గొల్లపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు**



**కాజులూరు మండలం విశ్వం వాయిస్ న్యూస్ :** గొల్లపాలెం గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ తిరుపతి లడ్డు ప్రసాదం అపవిత్రం అయిన కారణంగా చేపట్టిన దీక్షకు మద్దత్తుగా,గొల్లపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సలాది పుష్పావతి అధ్యక్షతన,108 సారులు ప్రధక్షణ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాంచంచంద్రపురం నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, కూటమి నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు పీఎం సూర్య ఘర్ రూట్ ఆఫ్ సోలార్ ని వినియోగించుకోవాలి



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** విద్యుత్ శాఖ నూతన సూపరింటెండింగ్ ఇంజనీర్ సిద్దెల రాజబాబు సాధారణ తనిఖీలలో భాగంగా రామచంద్రపురం విద్యుత్ శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. శనివారం రామచంద్రపురం విద్యుత్ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా అపరిస్కృతంగా ఉన్న లైన్లు,ఇతర విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రిజిస్ట్రేషన్ మరియు విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 సంప్రదించవచ్చని తెలిపారు. పీఎం సూర్య ఘర్ రూట్ ఆఫ్ సోలార్ కొరకు సబ్సిడీ వినియోగదారులు రిజిస్ట్రేషన్ నిమిత్తం విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు,ఏడి కంచుమర్తి మురళీమోహన్, రామచంద్రపురం అసిస్టెంట్ ఇంజనీర్ మేడిశెట్టి వెంకటరమణ ఆలమూరు ఏఈ డి.ఎమ్.కె.డి ప్రసాద్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

### 20లక్షల అమ్మవారి బంగారు కిరీటాన్ని
# తిలకించి పులకించిన భక్తజనం

**- జైశ్రీరామ్ నామ స్మరణలతో దద్దరిల్లిన కోరుకొండ**





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామసేన సమితి అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో గోకవరం దేవిచౌక్ లో కొలువైన అమ్మవారికి సుమారు 20లక్షల రూపాయలతో చేయించిన బంగారు కిరీటాన్ని కోరుకొండ భక్తులు తిలకించి పులకించారు. శనివారం కోరుకొండలోని గాదరాడ, నరసాపురం, కోరుకొండ, పశ్చిమ గోనగుడెం, కాపవరం తదితర గ్రామాల్లో భక్తుల సందర్శనార్థం కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బంగారు కిరీటానికి వివిధ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి బంగారు కిరీటాన్ని కనులారా తిలకించి దర్శించుకుని పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, మాజీ సర్పంచ్ కటకం అన్నపూర్ణాచలం, వెంకటేశ్వరరావు మాస్టారు, జనసేన పార్టీ మండల గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, కామిశెట్టి దొరబాబు, కృష్ణవేణి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదిత్యలో జాషువా జయంతి నివాళులు

**- డా.బాలచందర్ సాదేను సత్కరించిన కళాగౌతమి**

**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో కళా గౌతమి మరియు తెలుగు సారస్వత పరిషత్ సాహిత్య సంస్థల తరపున, డాక్టర్ బి.వి.ఎస్. మూర్తి ఆశీస్సులతో జాషువా జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి మహాగణపతి భజరే పాటతో ప్రార్థన గీతాన్ని ఆమె వేదిక పైకి అతి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సభకు ఆదిత్య ప్రిన్సిపాల్ సిహెచ్.ఫణి కుమార్ అధ్యక్షత వహించగా,డాక్టర్ బి.వి.ఎస్.మూర్తి తొలి పలుకులు పలికారు. ముఖ్యఅతిథి బహుముఖ ప్రజ్ఞాశాలి అనేక బిరుదులు, 40 కి పైచిలుకు సత్కారాలు పొందిన, పెనుగొండ జూనియర్ కళాశాలలో తెలుగు శాఖధిపతి అయిన. డాక్టర్ బాలచందర్ సాదే జాషువా గురించిన అనేక పద్యాలను రాగయుక్తంగా చదివి,తమ ప్రజ్ఞా పాటవాలతో, అనర్గళంగా ఒక గంట సేపు ప్రసంగించారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సత్కారాలు పొంది, వేళల్లో ప్రతిసాపత్రాలు కవితలు రాసిన డాక్టర్ బాలచంద్ర సాదేని సత్కరించడం సంతోషకరమని, నిజానికి ఇంత అద్భుతంగా ప్రసంగిస్తారని తనకు తెలియదని ఇది విద్యార్థులు అదృష్టమని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.వి.ఎస్.మూర్తి మాట్లాడుతూ కులమ తాలకతీతంగా



జాషువా నిలిచారని, అలాగే తమ కళా గౌతమి సభ్యులు యార్లగడ్డ మోహన్ రావు ఎంతో హుందాగా అందరితో కలిసి మెలిసి ఉంటారని గొప్ప కవి అని చెప్పారు. ఈ సందర్భంగా ధర్మవ్యాధిని కథను కూడా వినిపించారు. జాషువాలో ఎప్పుడూ భావదారిద్ర్యం లేదని, తాను ఎప్పుడూ తనను తాను తక్కువ చేసుకోలేదని, హిందువుల యొక్క కావ్యాల గొప్పతనాన్ని తెలుపుతూ, కొందరిలో ఉన్న కులభేదం మతభేదాన్ని మాత్రం నిరసించారని తెలియజేశారు. ప్రతిమల పెండ్లి పద్యమును "నాలుగు పడగల హైందవ నాగరాజు" వంటి పద్యాలు, పిరదౌసి లోని పద్యాలు ఉటంకిస్తూ , జాషువా జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను, ఉపన్యసించిన బాలచంద్ర సాదే ని అభినందించారు. విశ్రాంత అధ్యాపకులు ముంగడ సత్యనారాయణ మాట్లాడుతూ జాషువా యొక్క వ్యక్తిత్వము వారి కవిత్వము తనకు ఎంతో ఇష్టమని,హరిశ్చంద్ర లోని ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలములు నిప్పుల లోన కరిగిపోయే...అంటూ రాగయుక్తంగా పాడి అలరించారు.

ఈ కార్యక్రమానికి కళా గౌతమి సభ్యులు, కవి ఓబులేసు,కడియం నుండి ఉత్తమ రైతు రాజు,తదితరులు హాజరై సభను సుసంపన్నం చేశారు. సత్కారాలు తదుపరి డా.బి హెచ్.వి. రమాదేవి వందన సమర్పణ చేయగా, జనగణమనతో కార్యక్రమం ముగిసింది.

## పర్యాటక రంగ అభివృద్ధికి పెద్దపీట

**జిల్లా కలెక్టర్ అర్.మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం సెప్టెంబర్ 28: పర్యాటక రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ టెంపుల్ టూరిజంతో పాటు ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా సందర్శ కులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి అధికారులతో కోనసీమ ప్రాంతంలో ఇప్పటికే స్థాపించిన టూరిజం కేంద్రాల నిర్వహణ స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కోటిపల్లి, పాశర్లపూడి, ఆదూరు, అంతర్వేది, ఎస్ యానం, దిండిలలో ఉన్న పర్యాటక ప్రాం తాలకు పర్యాటకులు విశేషంగా ఆకర్షితులయ్యే దిశగా పర్యాటకరంగ అభివృ ద్ధికి యోచన చేస్తున్నట్లు తెలిపారు. అతిథి దేవోభవ అనే ప్రాచీన సూక్తికి స్థానికంగా ఉన్న పర్యాటక రంగం నిలువుటద్దంలా నిలవాలన్నా రు. జిల్లాలో 17 బీచ్ పాయింట్లు ఉన్నాయని వీటికి అనుబంధంగా పర్యాటకరంగ అభివృద్ధికి అనువైన వాతావరణం ఉన్నది లేనిది పర్యాటక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యసాధ్యాలపై పూర్తి వివరాలు సేకరించాలని కోరారు. పర్యాటక ప్రదేశాలను కలిపి టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. టూరిజం రంగంలో ప్రత్యక్షంగా, ఇతర రంగాల్లో పరోక్షంగా ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. స్థానికంగా ఉన్న పర్యాటక కేంద్రాలకు టెంపుల్ టూరిజానికి నూతనంగా ప్రవేశపెట్టిన స్వదేశీ దర్శన్, ప్రసాద్ దర్శన్ పథకాలకు స్థానిక ప్రాంతాలు అనువైనవీ లేనిది క్షేత్రస్థాయిలో విచారించాలని టూరిజం అధికారులను కోరారు. ఐదు టూరిజం ప్రాజెక్టులకు బోటింగ్ టెర్మినల్ జెట్టీలు, బార్ అండ్ రెస్టారెంట్లు రిసార్టు ఉన్నది లేనిది ఆరా తీశారు. కేవలం దిండి హరిత కోకోనేట్ రిసార్ట్లో మాత్రమే బోటింగు రిసా ర్ట్స్, రెస్టారెంట్లుతో మరియు రెండు హౌస్ బోట్లు రెండు ఫాంటు బోట్లు ఒక స్పీడ్ బోట్ తో నిర్వహించడం జరుగుతోందని టూరిజం అధికారులు జిల్లా కలెక్టరుకు వివరించారు. మిగిలిన ఐదు ప్రాంతాలలో బార్ అండ్ రెస్టారెంట్ బోటింగ్ కొరకు అనుమతులు లేక తదితర కారణాల వల్ల ప్రాజెక్టుల నిర్వహణ నిలిచిపోయిందని వారు వివరించారు. పర్యాటక మంటే తీర్థయాత్రలు, పుణ్య క్షేత్రాలకు వెళ్లడమే కాకుండా ఇప్పుడు యువత చారిత్రక, ప్రాకృతిక ప్రదేశాల సందర్శనకు ప్రాదాన్యమి స్తోందని బీచ్ టూరిజం, డెస్టినేషన్ వివాహాలు ప్రోత్సహించడం జరుగుతోంద న్నారు. త్వరలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టెంపుల్ సర్క్యూట్ టూరిజం అన్నవరం, అంతర్వేది, తదితర ప్రాంతాలలోని దేవాలయాలను కలుపుతూ నిర్వహణను త్వరలో ప్రారంభించనున్నట్లు వారు వివరించారు. గోగుల్లంక, పశు వులంక, చింతలమోరి, శివకోడు లంక లలో కూడా పర్యాటకరంగా అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పర్యాటక అధికారి డి వెంకటాచలం, ప్రాంతీయ సంచాలకులు స్వామి నాయుడు, డివిజనల్ మేనేజర్ పవన్ కుమార్, మేనేజర్ గంగ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ పౌండేషన్ ఆద్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ జయంతి వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సర్దార్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా అమలాపురం సర్దార్ భగత్ సింగ్ సెంటర్ నందు ఆజాద్ పౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగసుధా కొండ ఆద్వర్యంలో భగత్ సింగ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యెనుముల పద్మరాజు, అమలాపురం మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను, ఆజాద్ పౌండేషన్ సభ్యులు నల్లా అజయ్ విచ్చేశారు. పద్మరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ దేశానికి సేవా చేస్తూ ప్రాణాలు అర్పించారు అని యువత ఆయనను ఆదర్శంగా తీసుకో వాలి అని తెలిపారు మరో అతిధి ఏడిద శ్రీను మాట్లాడుతూ గతంలో భగత్ సింగ్ సెంటర్గా ముమ్మిడివరం గేటు ని పద్మరాజు నామకరణం చేసి నెలకొల్పారు అని అప్పటి మున్సిపాలిటీ లో కూడా తీర్మానం జరిగింది అని మళ్ళీ ఆజాద్ పౌండేషన్ భగత్ సింగ్ సెంటర్ వెలుగు లోకి తీసుకువచ్చింది అని తెలిపారు. నల్లా అజయ్ మాట్లాడుతూ మళ్ళీ వచ్చే సంవత్సరం భగత్ సింగ్ సెంటర్ పూర్తిగా వెలుగులోకి వచ్చే విధంగా ప్రయత్నం చెయ్యాలని యువత పూర్తి సహకారం అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆజాద్ పౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగసుధా కొండ, ఆకెళ్ల నారాయణ మూర్తి,కోన స్వామి,నల్లా సంజయ్, కొత్తపల్లి వంశీ, అడబాల బుజ్జి, కల్వకొలును సత్తిబాబు,పడాల బాబు, త్రిపుర సతీష్,సాధనాల వినయ్, గోకరకొండ సాయి ధర్,పెనుమాక అమర్, అక్కల రవి కూమార్ తదితరులు భగత్ సింగ్ కి నివాళులు అర్పించారు.

## క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుంది

**క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి.. రాష్ట్రస్థాయి న్యాయవాదుల క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, అందరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు .రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి న్యాయవాదుల షటిల్ బ్యాట్మెంటన్, చెస్, క్యారమ్స్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత షటిల్ బ్యాట్మెంటన్ ఆడి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ చారిత్రక రాజమహేంద్రవరం నేడు రాష్ట్ర స్థాయి న్యాయవాదుల క్రీడా పోటీలకు వేదిక కావడం అభినందనీయమ న్నారు. క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్ మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్రంవ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్ నుండి న్యాయవాదులు హాజరయ్యారు అన్నారు.బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కాశీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజీ బిజీగా ఉండే న్యాయవాదులకు మానసిక ఒత్తిడిని అధిగమించ డానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయ న్నారు. అనంతరం షటిల్ బ్యాట్మెంటన్, క్యారమ్స్, చెస్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బార్



అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పెళ్లూరి రమేష్, కోశాధికారి కర్ర హనుమంతరావు, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణ పాప, సీనియర్ న్యాయవాది డివివి త్రినాథ్, జాయింట్ సెక్రెటరీ ధర్నాలకోట వెంకటేశ్వరరావు, లేడీ మెంబర్ పద్మిని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరుణ్ కుమార్, న్యాయవాదులు కేవీ ప్రసాద్, శేషు,హ్యాపీ వినోద్, గొట్టుముక్కల అనంతరావు, కె వి సత్యనారాయణ,కరుణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య కలిసిన కలెక్టర్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య వారిని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చెం అందచేశారు.తూర్పుగోదావరి జిల్లా పర్యటన కు విచ్చే సిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## 4 దశాబ్దాలు పూర్తిచేసుకున్న జిఎస్ కృష్ణ లా కాలేజీ

**త్వరలో 40వ వార్షిక వేడుకలు నిర్వహిస్తున్నాం డైరెక్టర్ శరత్ కృష్ణ వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తన నానమ్మ స్వర్గీయ వి శారదా హెచ్ రావు 1983లో నెలకొల్పిన శ్రీ గుర్రాల సతేంద్ర కృష్ణ మెమోరియల్ (జిఎస్ కె ఎం) లా కాలేజీ నాలుగు దశాబ్దాలు పూర్తిచేసుకుందని కళాశాల డైరెక్టర్ పి శరత్ కృష్ణ చెప్పారు.త్వరలోనే 40వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శారదా రావు ఎంతో కృషిచేసి రాష్ట్రంలోనే పేరెన్నికగన్న కళాశాల గా తీర్చిద్దారని తెలిపారు. పిడింగొయ్యిలో మూడెకరాల స్థలంలో భవనాలు నిర్మించారని తెలిపారు. ఇక్కడ చదివిన వారిలో నాలుగువేలమంది వివిధ బార్ అసోసియేషన్ లలో న్యాయవాదులుగా నమోదయ్యి, ప్రాక్టీస్ చేస్తున్నారని, హైకోర్టులో ఐదుగురు జడ్జీలుగా ఉన్నారని, దాదాపు 40మంది డిస్ట్రిక్ట్ జడ్జీలుగా ఉన్నారని ఆయన వివరించారు. లా కమిషన్ లో కూడా ఉన్నారని, న్యాయాధికారులుగా పనిచేస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల కళాశాల పేరు ప్రతిష్టలను దెబ్బతీసేవిధంగా కొన్ని అవాస్తవ ప్రచారాలు సాగుతున్నాయని శరత్ కృష్ణ ఆవేదన చెందారు.కొట్టేసిన తప్పుడు కేసుల గురించి కూడా ప్రచారం చేస్తూ, ఇబ్బందులు కల్గించాలని చూడడం దారుణమని ఆయన విచారం వ్యక్తంచేస్తూ, ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మధుసూదనరావు, సూపరింటెండెంట్ ఎస్ ఎస్ వి లక్ష్మణరావు,సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.బాలకృష్ణ,కమిటీ మెంబర్ జి శ్రీనివాస్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషన్లు పనులు రేట్ల కొత్త రేట్లు 2025 జనవరి అమలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది.ఈసమావేశంలో ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ వచ్చే నెల నాలుగవ తేదీ నుండి ప్రతినెల ఎలక్ట్రికల్ పనులకు సెలవు దినముగా ప్రకటించడమైనదని తెలియజేశారు. తదుపరి ఎలక్ట్రీషన్లు పని నిమిత్తం రేట్లు విషయంలో పడుతున్న ఇబ్బందులు దృశ్య కొత్త రేట్ల అమల విధానాన్ని 2025 జనవరి నుండి ప్రారంభిస్తున్నట్లుగా ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ రేట్ల విషయము మరియు నాలుగో తేదీ పనులు నిలుపుదల గురించి రాజమహేంద్రవరంలో ఉన్న బిల్డర్లు, ఇంజనీర్లు కాంట్రాక్టర్లు షాపు యజమానులు వినియోగదారులు మరియు ఇతర యూనియన్ల వారు అందరూ గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కు సహకరించ వలసిందిగా కోరుతున్నామని తెలియజేశారు.తదుపరి గౌరవ అధ్యక్షులు ఎడ్ల సూర్యచంద్రరావు మరియు ఎంవిజివి ప్రసాద్ మాట్లాడుతూ యూనియన్ కు నూతన ట్రెజరర్ గా సుదర్శన్ షణ్ముఖంని నియమిస్తున్నట్లుగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కాకి రవిబాబు, సెక్రటరీ ఆసపు శ్రీనివాస్, బుజ్జి,జాయింట్ సెక్రటరీ గోవాడ కొండబాబు,స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, కమిటీ మెంబర్లు నిమ్మలపూడి రవివర్మ,గెడ్డం ప్రసన్నకుమార్, ఉత్తరాల సోమేశ్వరరావు,పోలేపల్లి విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## దేవుడిని రాజకీయాల్లోకి తీసుకురావడం దురదృష్టకరం

**కలియుగ వైకుంఠ స్వామి లడ్డుపై చంద్రబాబు ఆరోపణలు ఆయన జీవితంలో మాయని మచ్చ**

**చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ పూజలు**

**సిఎంగా పట్టు వస్త్రాల సమర్పించిన జగన్ దేవుడిని దర్శించుకునేందుకు డిక్లరేషన్ ఎందుకు ఇవ్వాలి ?**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం 100 రోజులలో ప్రజలకు ఏమీ చేయలేక దేవుని రాజకీయాల్లోకి తీసుకు వచ్చారని, ఈ విధానం దురదృష్టకరమని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. శనివారం రాజమండ్రి దేవి చౌక్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు భగవంతుడిపై నిందలు వేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భగవంతుడిపై చేసిన ఆరోపణలు ఆయన జీవితంలో మాయని మచ్చ అని అన్నారు. జంతువుల కొవ్వును తిరుపతి ప్రసాదం లడ్డులో వాడారని నీలాపా నిందలు వేసారని అన్నారు. ఏ ఆర్ డైరీ కి టెండర్ కాల్ ఫర్ చేసింది ఎవరని ప్రశ్నించారు. ఏ ఆర్ డైరీ మే 13న టెండర్ ఇస్తే జూన్ 12 న నెయ్యి సప్లై చేశారని వివరించారు. నెయ్యి సప్లై చేసే ట్యాంకర్లు టెస్టులు చేసి ఆలయంలోకి అనుమతిస్తారని అన్నారు. కల్తీ జరిగిన నాలుగు లారీలను రిజక్టు చేశారని, అలాంటప్పుడు కల్తీ నెయ్యి ఎలా వాడారని ప్రశ్నించారు. 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో 14 లారీలు రిజెక్ట్ చేయడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా 18 లారీలను రిజెక్ట్ చేశారని తెలిపారు. జంతువు లడ్డులో వాడినట్లు ఆరోపిస్తున్న వారు 2వ అభిప్రాయం ఎందుకు తీసుకోలేదు అని ప్రశ్నించారు. రెండు నెలల తర్వాత ఎన్డీఏ లెజిస్లేషన్ సమావేశంలో నెయ్యిలో కల్తీ జరిగినట్లు ఆరోపించారని వివరించారు. కల్తీ జరిగినట్లు 2 నెలలు ఎందుకు జాప్యం చేశారని ప్రశ్నించారు. బిజెపికి మరక అంటించడానికి ఈ నాటకం ఆడుతున్నారని అన్నారు.ఈవో మొదట విజిటబుల్ ఆయిల్ కలిసిందని ఆరోపించారని రెండవసారి జంతు కొవ్వు కలిసినట్లు ఆరోపించడం జరిగినట్టు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి దేవుడు గుడికి వెళ్ళడానికి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. మత విద్వేషాలు సృష్టించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని దేవుడి దర్శనానికి వెళ్లకుండా ఆపారని అన్నారు. జగన్ ఐదు సంవత్సరాల పాలనలో బ్రహ్మోత్సవాల సమయంలో దేవుడికి పట్టు వస్త్రాలు సమర్పించారని అప్పుడు లేని డిక్లరేషన్ ఇప్పుడెందుకు సమర్పించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ దుర్బుద్ధితోనే జగన్ పై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలలో ఆదరణ పెరుగుతుందని చూసి ఓర్వలేకే ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# జనసేన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపిన మేకల కృష్ణ

**- పదవులపై శంఖవరం జనసేన సంఘం హర్షం**





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వం వివిధ రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్ల నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ను రాష్ట్ర మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చెర్మన్‌గా నియమించి నందుకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గంలోని మండల కేంద్రం శంఖవరం గ్రామ జనసేన పార్టీ సంఘం శనివారం హర్షం వ్యక్తం చేసింది. కూటమి నేతలకు సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అంతే గాకుండా సంఘం తరపున అధ్యక్షులు మేకల కృష్ణ నేరుగా విశాఖ నివాసానికి వెళ్ళి తమ్మిరెడ్డి శివశంకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల చెండును అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పూమాలవేసి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పిఠాపురం ప్రైవేటు నివాస గృహం గోకులం హోటల్లోని ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ (టిడ్కో) ఛైర్మన్ గా నియమితులైన వేములపాటి అజయ్ కుమార్ ను శంఖవరం గ్రామ జనసేనపార్టీ అధ్యక్షులు మేకల కృష్ణ కలిసి పూల గుత్తిని అందజేసి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా మేకల కృష్ణ మాట్లాడుతూ జనసేనప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ప్రోత్సాహంతోనే నేను జనసేన పార్టీలో చేరానని, ఆయన్ని తన రాజకీయ గురు వర్యులుగా భావించి, ఆయన ఆదర్శ భావాలను అనుసరిస్తూ ఉన్నానని, ఆయన అడుగు జాడల్లోనే ప్రయాణిస్తానని కృష్ణ తన గురించి తాను చెప్పుకున్నారు. అదే విధంగా వేములపాటి అజయ్ కుమార్ నాయకత్వంలో పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలు మండలంలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పనిచేసానని తమ్మిరెడ్డి శివశంకర్, వేములపాటి అజయ్ కుమార్ సేవలను గుర్తించిన జనసేనాని కొణెదల పవన్ కళ్యాణ్ ఇరువురినీ రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవుల్లో నియమించడం చాలా సంతోషకరమని మేకల కృష్ణ తెలిపారు.

# అందరికీ మంచి చేయడమే ఈ ప్రభుత్వ ధ్యేయం

**- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు**






**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలందరూ సంక్షేమంతో సుఖంగా జీవించేలా కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు తీసుకురానుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఈ వంద రోజుల్లో సాధించిన ప్రగతి, చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాల గురించి వివరిస్తూ.. స్థానిక 4, 5, 6, 7, 8, 33 డివిజన్లకు సంబంధించి 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజా వేదిక కార్యక్రమం శనివారం సాయంత్రం స్థానిక రేచర్లపేట రైల్వే గేటు వద్ద నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పాలన చేపట్టిన వంద రోజుల్లోనే.. అర్హులందరికీ పింఛన్ల సొమ్ము పెంచి అందజేసిందన్నారు. అలాగే రైతులకు రుణ సాయం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటించారన్నారు. అలాగే కాకినాడ నగరంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కాకినాడ నగరాన్ని స్వచ్ఛ నగరంగాను, గంజాయి రహిత నగరంగాను తయారు చేస్తామన్నారు. ఇప్పటికే కాకినాడలో గంజాయి తగ్గుముఖం పట్టిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు అందజేస్తామన్నారు. ముఖ్యంగా ఫేజ్-1 ఇళ్ల స్థలాలు పొందిన వారందరూ మార్చి 2025 లోపు ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. లేకుంటే ఆ తర్వాత ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం ఏమాత్రం రాదన్నారు. కొమరగిరిలో లే అవుట్లో స్థలాలు పొందిన వారందరూ త్వరిత గతిన గృహాలు నిర్మించుకోవాల న్నారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే వనమాడికి తమ సమస్యల వినతులు అందజేశారు. వారి సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ మనోహర్, నగర పాలక సంస్థ కార్యదర్శి ఏసుబాబు, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మెషీన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు, సచివాలయాల సిబ్బంది, యానిమేటర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెంలో ఎంపీటీసీ వర్ష బాలకృష్ణ సంస్మరణ సభ

**- పాల్గొన్న ప్రజాప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు**

**- రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు**






**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యుడు వర్షా బాలకృష్ణ సంస్మరణ సభ శనివారం కన్నాయిగూడెంలోని వారి స్వగృహంలో నిర్వహించగా వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాలకృష్ణ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివంగత ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మొదటగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు , కార్యకర్తలు బాలకృష్ణతో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బాలకృష్ణ మరణం వైకాపా పార్టీకి తీరని లోటుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యదర్శి దామర్ల రేవతి , వైకాపా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకట్ (బుజ్జి) , నెల్లిపాక ఎంపీటీసీ బూరం అంజలి , దేగల వంశీ , కురినాల విజయ్ , ముదిగొండ వినయ్ , రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# మసీదు నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్




**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చట్టి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి గాను తన వంతు సాయంగా వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం చట్టి ముస్లిం సహోదరులకు 50 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉత్తమ అలవాట్లు, దయాగుణం, దానగుణం, సహనం వంటి మంచి గుణాలను మనుషులకు అందించే ఒక మంచి గ్రంథాలయం నడవడికను మార్చి దైవం వైపు మనిషిని నడిపించే ఒక దేవాలయం మసీదు అని ఆయన తెలిపారు. మసీదు నిర్మించి అందులో ప్రతిరోజు 5 పూటల నమాజు చదివినప్పుడే మనం నిర్మించుకున్న మసీదుకు విలువ విశిష్టతలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు ముస్లిం సహోదరుడు నమాజ్ ప్రార్థనలకు హాజరై తన వంతు కర్తవ్యం గా మసీదు అభివృద్ధి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెకె సి టి ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, చట్టి గ్రామస్తులు చాంద్ పాషా, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు కీలక పాత్ర పోషిస్తాయి

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక ప్రగతి బహుముఖంగా విస్తరించడానికి జాతీయ రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని ఆ దిశగా రహదారి విస్తరణ అభివృద్ధికి సంబంధించి ఇండ్లు భూములు కోల్పోయిన నిర్వాసితులు సామాజిక బాధ్యతతో తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కు మార్ కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశపు హాలు నందు జాతీయ రహదారులకు సంబంధించిన ఇంజనీర్లు రెవెన్యూ సిబ్బందితో జిల్లాలో పాశర్లపూడి - దిండి వరకు నిర్వహిస్తున్న రహదారి విస్తరణ అభివృద్ధి పనులకు సంబంధించి అభ్యంతరాలు, పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం అవార్డు పాసై ఇండ్లు భూములు కోల్పోయిన నిర్వాసితుల ప్రస్తుతం నష్టపరిహారం పెంచాలని అభ్యంతరాలు లేవనెత్తుతున్న నేపథ్యంలో భూ నష్ట పరిహారాలపై మరొకసారి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ ద్వారా సమగ్రాభివృద్ధికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. జిల్లా మరియు వివిధ ప్రాంతాల అభివృద్ధిలో జాతీయ రహదారులు కీలకపాత్ర పోషిస్తాయని, దీనివల్ల ఆయా ప్రాంతాల ఆర్థిక ప్రగతి బహుముఖంగా విస్తరించడం తోపాటుగా ప్రాంతాల మధ్య అనుసంధానం పెరిగి, ఆ ప్రాంతాలు ఆర్థికంగా పురోగమించగలవని తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజం దిశగా ఈ జాతీయ రహదారులు దోహదపడతాయన్నారు. కోనసీమ జిల్లాలో ఉన్న వివిధ జాతీయ రహదారుల విస్తరణకై ప్రతిపాదిత పెండింగ్ భూసేకరణ పనులు వేగవంతం చేసి ఆయా రవాణా సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు అన్ని చర్యలు పటిష్టంగావించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జాతీయ రహదారి పాసర్లపూడి- దిండి రోడ్డు విస్తరణ, జాతీయ రహదారులు రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వపు శాఖ ఆధ్వర్యంలో మొదటీ ప్యాకేజ్ విస్తరణ పనులు 2022 నవంబర్ మాసంలో పూర్తయ్యాయని రెండో ప్యాకేజీ దిండి నుండి ఆరంభమైందని పాసర్లపూడి వద్ద భూసేకరణకు సంబంధించి భూస్వాముల నుండి కొన్ని ఇబ్బందులు వచ్చాయని ఆ దిశగా పరిష్కార చర్యలు చేపట్టామన్నారు. గతంలో ఈ రోడ్డు కేవలం ఏడు మీటర్లు వెడల్పుతో ఉండేదని ప్రస్తుతం దీన్ని పది మీటర్ల క్యారేజీ రోడ్డుగా డివైడర్తో సహా ఇరువైపులా కాలువలతో విస్తరించి నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, జాతీయ రహదారులు రోడ్డు అథారిటీ మంత్రిత్వపు శాఖ పిడి సాయి శ్రీనివాసులు , రహదారుల భవనాల శాఖ ఎస్ ఇ బి రాము, కాంట్రాక్టర్ పీఎం రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి ట్రాన్స్కో, ఈఈ రవి కుమార్, జల వనరుల శాఖ ఈఈ డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరం దసరా ఉత్సవాలకు శ్రీకారం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం శివాలయం వెలుపలి ప్రాంగణంలో శ్రీ శివ సత్య సాయి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు ఉత్సవ కమిటీ ముహూర్తం రాటను వేసి ఉత్సవ పనులను ప్రారంభించారు. ఆటో యూనియన్ సభ్యులు, మహిళలు చేతుల మీదుగా అర్చకులు మల్లేష్ కుమార్ పందిరి రాటకు పసుపు, కుంకుమ, మామిడి ఆకులతో అలంకరించి, పూజలు నిర్వహించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు నడిశెట్టి నూకరాజు (కాపు), బొమ్మిడి వెంకటరమణ, మాణిక్యాలు, మైనం సూరిబాబు మాట్లాడుతూ... ఇక్కడ ఈ 9 వ దసరా ఉత్సవాలు ప్రజల సహకారంతో ఘనంగా జరుగుతాయని, అక్టోబర్ 3 వ తేదీన శివాలయం వద్ద అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పుతామని, ఉత్సవాలు పురస్కరించుకొని భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించు కోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాది రమణ, వజ్రపు రామకృష్ణ, బుజ్జి, బొమ్మిడి సత్యనారాయణ, లిల్లియ్య ,శ్రీను, దేవారపు బుజ్జి, మద్దూరి మణి, భక్తులు పాల్గొన్నారు.

# "మన ఇల్లు మన గౌరవం "అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే పంతం






**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో కాకినాడ రూరల్ మండల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఇల్లు మన గౌరవం ద్వారా గృహ లబ్దిదారుల అవగాహన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ప్రతి మనిషి కల సొంత ఇల్లు నిర్మించుకోవడం, మన ఇల్లు మన గౌరవం ద్వారా గృహ లబ్దిదారుల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంభందిత శాఖల వారికి ఎమ్మెల్యే పంతం నానాజీ అభినందనలు తెలిపారు. లబ్దిదారులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఇంటిని నిర్మించుకొని సొంతంటి కలను నిజం చేసుకోవాలని కోరారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో చొరవ తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించి నూతన లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. 2025 సంవత్సరం నాటికి 1 లక్ష 50 వేల ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని ఎమ్మెల్యే పంతం నానాజీ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తులసి పాక పిహెచ్‌సి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎస్ ఉదయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఏర్రంపేట కస్తూరిబాయి స్కూల్ లో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాల్లో కొంతమంది విద్యార్థులు అనీమియా రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్య అధికారి తెలియజేశారు. అలాగే కొంత మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు టెస్టులు చేసి మందులు ఇచ్చారు. జ్వరంతో ఉన్న విద్యార్థులను ఏరియా హాస్పిటల్ చింతూరుకు రిఫర్ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి పిల్లలకు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను పరిశుభ్రంగా తెలుసుకోవాలని, అలాగే ఎలర్జీ ఉన్నవారు ఒకరి దుస్తులు మరొకరు వేసుకోకూడదని, ఎవరు దుప్పటి. టవళ్లు. సబ్బులు వారే వాడుకోవాలని సూచించారు. కొంత మంది విద్యార్థులకు గొంతు నొప్పి వాపు ఉండడం జరుగుతుందని, వేడి చేసిన నీళ్లు ఉప్పు కలుపుకొని నోటిలో పోసుకుని పుక్కిలించి ఉయ్యాలని. అలాగే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎక్కువగా తీసుకోవాలని ముఖ్యమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే కంటికి సంబంధించిన ఆప్తాల్మిక్ కిషోర్ ఐ స్క్రీనింగ్ కూడా చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి . ఎంపిహెచ్‌సిఓ. సిహెచ్ వెంకటేశ్వరరావు, హెచ్.వి.పి.సరోజినీ. గంగ రాజు. ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల విజయవాడలో సంభవించిన వరద బాధితుల సహాయార్థం లయన్స్ క్లబ్ అమలాపురం, లయన్స్ క్లబ్ వశిష్ట, లయన్స్ క్లబ్ కోనసీమ సంయుక్త ఆధ్వర్యం లో జి ఈ టి లీడర్ లయన్ ముదునూరి శ్రీరామరాజు రు.1,00,000/- చెక్కు, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) చేతుల మీదుగా జిల్లా గవర్నర్ లయన్ ఇ వి వి ఈశ్వర్ కుమార్ కి అందజేసారు... అనంతరం జిల్లా గవర్నర్ లయన్ ఇ వి వి ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ విజయవాడలో వరదలు రావడం చాలా దురదృష్టకరమని, వరద బాధితులు చాలామంది సర్వం కోల్పోయిన వారికి అమలాపురం లో లయన్స్ క్లబ్ అన్నీ అండగా నిలిచి వారికి సహాయం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమలాపురం లో అన్నీ లయన్స్ క్లబ్ లు, అన్ని సేవా రంగాల్లోనూ పేదవారికి సహాయం చేయడంలో ముందుంటుందని కొనియాడారు. లయన్ ఎమ్ శ్రీరామరాజు మాట్లాడుతూ విజయవాడలో సంభవించిన వరదలు వలన అన్ని కుటుంబాలు సర్వం కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని, ఎవరికి ఏ ఆపదలు వచ్చిన వారికి సహాయం చేయడంలో మా క్లబ్బు ఎప్పుడూ ముందుంటుందన్నారు దీనికి సహకరించిన క్లబ్ సభ్యులందరికీ వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పి డి జి లయన్ బాదం బాలకృష్ణ లయన్ పి ఉమామహేశ్వర రావు లయన్ వినోద్ లయన్ బి శ్రీనివాసరెడ్డి లయన్ పుల వర్తి శ్రీను లయన్ యర్రమిల్లి విశ్వేశ్వరరావు మరియు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గన్నవరం మాజీ పట్వారి పురుషోత్తమరావు హఠాన్మరణం

**- పార్థివ దేహానికి నివాళులర్పించిన ప్రముఖులు, స్నేహితులు**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన మాజీ పట్వారీ వూటుకూరు పురుషోత్తమరావు (73) శుక్రవారం సాయంత్రం ఛాతీ నొప్పితో హఠాన్మరణం చెందారు. కాగా పురుషోత్తమరావు భద్రాచలం పట్టణంలో జర్నలిస్ట్‌గా పని చేస్తుండటంతో పాటు ఆయన కుమారుడు శ్రీకాంత్ అడ్వకేట్ గా పనిచేస్తూ వైభవ్ జ్యుయలరీ పేరుతో నగల దుకాణం నిర్వహిస్తుండటంతో పలువురు న్యాయవాదులు, జర్నలిస్టులు, పోలీస్ అధికారులు, శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం బాధ్యులు, నగల వ్యాపారస్తులు, గన్నవరం పరిసర గ్రామాల ప్రజలు, పరిచయస్తులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పురుషోత్తమరావు భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే అంత్యక్రియల సందర్భంగా శనివారం భద్రాచలం పట్టణంలోని నగల దుకాణాలను మూసి వేసి పురుషోత్తమరావు మృతికి వ్యాపారస్తులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

### ఉండేశ్వరపురంలో వరల్డ్ రాబిస్ డే సందర్భంగా

## జాతీయ రాబిస్ నిరోధక కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ రాబిస్ నిరోధక కార్యక్రమం జరిగింది. జంతువుల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించే అవకాశం ఉన్నప్పటికీ వాటి నుంచి బయటపడలేకపోతున్నామని శునకాల దాడుల బారిన పడి రాబిస్ వ్యాధి సోకి ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ దశలో రాబిస్ గురించి, కుక్కకాటుకు గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య సిబ్బంది తెలియజేశారు. వ్యాధి ఉన్న కుక్క కరిస్తే మనిషికి ప్రాణం పోతుందని, రెండు నుండి మూడు వారాల లోపు చనిపోయే ప్రమాదం ఉందని, కుక్క కాటు గాయాలకు త్వరగా టీకా తీసుకోవాలని ముఖ్యంగా యాంటీ రేబిస్ టీకా తీసుకోవాలని వైద్య సిబ్బంది తెలియజేశారు. అనంతరం వైద్య సిబ్బంది, గ్రామస్తులు కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఎస్ కె. మౌనిక, ఏఎన్ఎం ఎం.పద్మ, ఆశాలు డి.విజయ, వి.రాణి, బి.వి.ఎల్ కుమారి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 31 మార్చిలోగా ఇళ్ళను నిర్మిస్తేనే సొమ్ములు వస్తయ్ ...!

- లేదంటే కేంద్ర నిధుల విడుదలకు అవరోధమే
- లబ్ధిదారులను అప్రమత్తం చేస్తోన్న ప్రభుత్వం
- ఏప్రిల్ 1 నుంచి పీఎంఎవై 2.0 అమలు
- సీతయ్యమ్మపేట లే-అవుట్‌లో సదస్సు
- మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో వెల్లడి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ళ స్థలాలను మంజూరు చేసారు. కేంద్రం ఒక్కో ఇంటి నిర్మాణానికి ఇచ్చే రూ.1.80 లక్షల నిధులనే తమవిగా గొప్పలు చెప్పుకున్నారు. ఇళ్ల నిర్మాణం మాత్రం సకాలంలో పూర్తి చెయ్యలేక పోయారు. ఇప్పటికే జిల్లాల్లో పూడిక చెయ్యని లే-అవుట్‌లు దర్శనం ఇస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు అవి చెరువులను తలపించాయి. కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రధానమంత్రి ఆవాసం యోజన (పీ.ఎం.ఏ.వై) పథకంలో పేదల ఇళ్ళ నిర్మాణ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న పేదల ఇళ్ళ నిర్మాణాన్ని వచ్చే 2025 మార్చి 31లోగా పూర్తి చెయ్యాల్సిందేనని కాకినాడ జిల్లా ఆడిట్ అధికారి, శంఖవరం మండల ప్రత్యేక అధికారి వై.సురేష్ బాబు ఖరాఖండిగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా 2025 మార్చి 31 నాటికి ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చెయ్యాలనే లక్ష్యంతో మన ఇల్లు %-% మన గౌరవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ లేఅవుట్లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంకత్తిపూడి, సీతయ్యమ్మపేట లేఅవుట్ల లబ్ధిదారులకు ఆయా గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక అధికారి వై.సురేష్ బాబు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రెండు చోట్లా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని వెల్లడించారు. వచ్చే మార్చి 31 నాటికి జగనన్న కాలనీల్లో ఇండ్లను గనుక నిర్మించి పూర్తి చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రధాన మంత్రి ఆవాస యోజనపథకం (పీఎంఎవై -1.0) ఇంటి నిర్మాణ నిధుల విడుదలకు ఖచ్చితంగా అవరోధం ఏర్పడు తుందని ఆయన వివరించారు. ఆ గడువు దాటితే కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలు మంజూరు చెయ్యదని, అందుకోసమే మన ఇల్లు - మన గౌరవం పేరుతో అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. అయితే పీఎంఎవై 1.0 లో లబ్ధిదారులకు 2025 మార్చి తరువాత ఫ్లోరింగ్, విద్యుద్దీకరణ, ప్లాస్టింగ్, మరుగుదొడ్లు నిర్మించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం (పీఎంఎవై - 2.0) గృహ నిర్మాణ పథకం ప్రారంభం అవుతుందని ఆయన వివరించారు. అయితే పీఎంఏవై 1.0 లో స్థలాలను తీసుకున్న లబ్ధిదారులకు మళ్ళీ స్థలాలను కేటాయించే అవకాశం లేదని, ఉన్న స్థలంలోనే ఇల్లు నిర్మించుకోవాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేసిందని చెప్పారు. కేంద్రం పీఎంఎవై 2.0లో రాయితీని పెంచే అవకాశం లేదని, గతంలో మాదిరిగానే రూ. 1.80 లక్షలు మాత్రమే మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే స్వర్ణాంధ్ర విజన్ 2047 గురించి వివరించారు. ఈ విజన్ లోని సుస్థిర, పర్యావరణ అనుకూలమైన వృద్ధి, భవిష్యత్తు నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు, పాలన మెరుగు పరచడం మహిళా సాధికారత, రైతుల ఆకాంక్షలు, బలహీన వర్గాల ఆకాంక్షలు, భారతదేశం మరియు ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ నిర్వహించాల్సిన పాత్ర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఇన్లైన్ క్లోరైనేషన్ విధానాలు, పనితీరును శంఖవరం మండల ప్రత్యేక అధికారి వై.సురేష్‌బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో సీతయ్యమ్మపేట ఉప సర్పంచ్ తోట కృష్ణ, మండల ఈవోపీఆర్డీ జయంతి వెంకట శివరామకృష్ణ, కత్తిపూడి గ్రేడ్ 1 కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, సీతయ్యమ్మపేట కార్యదర్శి జట్లా శివరామకృష్ణ, మండల హౌసింగ్ ఇంజనీరు, లే-అవుట్‌ల ఇన్‌ఛార్జి, సచివాలయ సంక్షేమ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా రిలే నిరాహారదీక్షలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం పట్టణం, గాంధీ సెంటర్, గడియారంస్తంభం వేదిక వద్దకు ముఖ్య అతిథులుగా పాల్గొని, పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా చిక్కం భీముడు, ఆకుల బుజ్జి ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టిన జన సైనికులు, వీర మహిళలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరవింపజేసిన, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఈ కార్యక్రమంలో పిండి రాజా, గండి స్వామి, తూము రమేష్, కర్రి బాబు, కోనా స్వామి, గంధం బ్రహ్మానంద నాయుడు, ఆకుల నాగ బాబు, అర్లపల్లి దుర్గ, అయ్యప్ప నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గొల్లకోటి చిన్నా, మున్సిపల్ టీడీపీ మాజీ కౌన్సిలర్ అశెట్టి ఆదిబాబు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జంపన సుమన్ వర్మ మరియు ఎన్.డి.ఏ. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కాకినాడ నగరంలో 'సైక్లాథాన్'..

**- జెండా ఊపి ప్రారంభించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన...**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం కాకినాడ నగరంలో సైక్లాథాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రాజా ట్యాంక్ నుంచి జేఎన్టీయూ కళాశాల వరకు జరిగే ఈ సైక్లాథాన్‌ను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, ఐఏఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 200 మంది వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నారన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నిర్వహించే ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో సుమారు ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించామని, రాబోయే రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. కాకినాడ నగరంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్లు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

### మాజి ముఖ్యమంత్రి జగన్ కలిసిన

## స్టూడెంట్ వింగ్ సహదేవ్



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి రాజోలు నియోజకవర్గం ఇంచార్జ్ గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయ స్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలి సిన వైయస్ఆర్సీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ స్టూడెంట్ వింగ్ తాడి సహదేవ్.ఈసందర్బంగా నియోజకవర్గంలో పలు విష్యాలు చర్చించారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని వైసీపీ పార్టీని బలోపేతం చేసేలా ప్రతి కార్యకర్తలు,నాయకులు పనిచేయాలని తాడి సహదేవ్‌కు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు చూచనలు చేశారు.

### ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కారం కోరుతూ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు జాయింట్ మీటింగ్






**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కారం కోరుతూ ఆశా వర్కర్స్ కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు జాయింట్ మీటింగ్ స్థానిక వైద్య ఆరోగ్య శాఖ అధికారుల కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ నరసింహనాయక్, డి ఐ ఓ డాక్టర్ శ్రీనివాస నాయక్ , డి పి హెచ్ ఎన్ ఓ నేలవేణి, డీసీఎం మణి కుమారి హెచ్ ఇ ఈ ఓ నరేంద్ర శేషు జిల్లా అధికారుల సమక్షంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమల్ల పద్మ ఆశా వర్కర్స్ యొక్క సమస్యలను వివరించారు ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన గైడెన్స్ ప్రకారమే పనిచేస్తారన్నారు ఈ ఆశ యాప్ తప్ప మిగిలిన ఆన్లైన్ వర్కులు ఆశా వర్కర్లతో చేయించరాదని నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని టి. బి కి సంబంధించిన సర్వేలను, లెప్రసీ సర్వేలను చేస్తున్నారు వాటికి పారితోషకాలు ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని అధికారుల వేధింపుల ఆపాలని కోరారు కరోనాలో ప్రాణాలకు తెగించి సేవలందిస్తూ కరోనాతో మరణించిన ఆశ వర్కర్లకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పి హెచ్ సి, యూ పి హెచ్ సి లలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయాలన్నారు ఫిబ్రవరి 9వ తేదీన రాష్ట్రంలో వైద్య ఆరోగ్యఅధికారులకు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకత్వంతో జరిపిన చర్చలకు మినిట్స్ కాపీలు ఇచ్చారు వాటికి వెంటనే జీవోలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు మా పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని రాష్ట్రానికి సంబంధించిన వాటికి రాష్ట్రానికి పంపిస్తాము మా పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు వ్రాతపూర్వకంగా సర్కులర్ పంపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నల్ల ఈశ్వరి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ నొక్కు లలిత ఆశా జిల్లా నాయకులు రాయుడు నాగలక్ష్మి, ఎంలక్ష్మి, భారతీప్రియ అంకాడి పద్మావతి ఎం ఆశాజ్యోతి లోవకుమారి ఉమాదేవి ఉమావతి గంగాభవాని వెంకటలక్ష్మి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా జిల్లా విద్యాశాఖధికారి పిల్లి రమేష్ ఒక ప్రకటన లో తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, పాఠశాల విద్యా శాఖ మరియు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో సైన్స్ బోధనలో నూతన పోకడలు మరియు ఆవిష్కరణలు అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. ఈనెల 30వ తేదీన సోమవారం నాడు అల్యూమిని సమావేశ మందిరం, జోహార్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ కాకినాడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను తన కార్యాలయంలో స్థిరవారం నాడు ఆవిష్కరించారు. వివిధ జిల్లాల నుంచి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సమన్వయకర్తలు మరియు కాకినాడ జిల్లా నుంచి భౌతిక శాస్త్ర, జీవశాస్త్ర ఉపాధ్యాయులు 330 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. సైన్స్‌లో నూతన పోకడలో అనే అంశం గురించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సైన్స్ విద్యలో కృత్రిమ మేధస్సును ఉపయోగించడం, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం మరియు పరిశోధన పద్ధతి, సైన్స్‌లో తాజా పోకడలు, సైన్స్ బోధనలో యాప్స్ ఆవశ్యకత అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, అకడమిక్ మానిటరింగ్ అధికారి వెంకట రామిరెడ్డి, జిల్లా ఉమ్మడి పరిక్షల విభాగం కార్యదర్శి వి.వెంకట్రావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### విద్యార్థినులు చట్టాలు హక్కులపై

## అవగాహన కల్పించుకోవాలి

**- మహిళా పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మికాంతం పిలుపు**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ఐ గర్ల్స్ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగన్నాథపురం ఉమెన్స్ జూనియర్ కళాశాల సదస్సు నిర్వహించడం జరిగింది. ముందుగా భగత్ సింగ్ 117జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ సి.హెచ్.మూర్తిరాజు గారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23ఏళ్ళ వయస్సులో పోరాడిన వ్యక్తి భగత్ సింగ్ అని భగత్ స్వతంత్రం పోరాటం కోసం పోరాడటమే కాకండా చదువులు మీద అదే మక్కువ ఉండేది అనీ ఆ విధంగా నేడు విద్యార్థులు బాగా చదవాలి అని అన్నారు.ఈ సదస్సు కీ ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి గారు మాట్లాడుతూ నేడు అమ్మాయిల రక్షణకు అనేక చట్టాలు అమలలో ఉన్నాయి అనీ వాటిని అమ్మాయిలు అవగాహన కల్పించుకోవాలి అనీ అన్నారు. అమ్మాయిలు సైబర్ నేరాల గురి కాకుండా వాటిని ఉపయోగించుకోకుండా ఉండాలనీ, సోషల్ మీడియాకు విద్యార్థినులు దూరంగా ఉండాలి అని అన్నారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ దేశంలో మహిళలకు,అమ్మాయిలకు రక్షణ కల్పించాలని డిమాండ్. విద్యార్థినులు విద్యాలో, ఉద్యోగంలో సమానం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలు, విద్యార్థినులపై దాడులకు కారణం అయినంటువంటి మద్యం, డగ్స్, అశ్లీల చిత్రాలు నివారించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సౌశీల్య,ఎండీ .షయబ్ బిబి,రామషేషు, సౌజన్య,సత్యశ్రీ గార్లు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఉపాధి భరోసా కల్పించి యధావిధిగా కొనసాగించాలి

**- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలి**






**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా వాలంటరీల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేయడం. నిరసన ధర్నాలో సచివాలయం వార్డ్ వాలంటీర్లకు ఉపాధి భరోసా కల్పించాలని, రాజకీయ కక్ష సాధింపులు, మానుకోవాలని, ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని నినాదాలతో నిరసన ధర్నా చేయడం. ఈ ముందుగా ధర్నాచౌక్ సెంటర్ నుండి, ఇంద్ర పాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం మీదుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ప్రదర్శన జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు నేరుగా అందించేందుకు గత ప్రభుత్వం వాలంటీర్ల పేరుతో నిరుద్యోగులను వాలంటరీగా వినియోగిస్తూ వారికి గౌరవ వేతనం 5000 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ వాలంటరీ వ్యవస్థ 2019 నుండి 5 సంవత్సరాల కొనసాగిందని, ప్రమాదమైన కరోనా సమయంలో వాలంటీర్ల సేవలు మరో లేవని, ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు సర్వీస్ చేయడంలో వాలంటరీ కీలక పాత్ర వహించారని ప్రసాదన్నారు. ప్రభుత్వ యొక్క పథకాలు ప్రజలకు తెలియజేయడం, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం, ప్ర జల సాధక బాధలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లడం వారి ముఖ్య జీవనోపాధి ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే వాలంటీర్లను ఏ ఒక్కరిని తొలగించని, వాళ్లకి ఇస్తున్న గౌరవ వేతనం 5000 రూపాయలు 10000 రూపాయలు పెంచి మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తక్షణమే అమలు చేయాలని కాకినాడ జిల్లా వాలంటరీ సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి వినోద్ కుమార్, నూరుకుర్తి విజయ్ కుమార్, బాలిక లోకేష్, ఆకుల హేమంత్, డి.దుర్గాదేవి, మాగాపు శేష వేణి, చల్లా రవికిరణ్, కొత్తపల్లి మంగతాయారు, సబ్బ శివరామకృష్ణ, చోడప నీడి సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటితోనే గౌరవం.. ఆనందమయ జీవనం

- మన ఇల్లు - మన గౌరవం' కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు
- మార్చి 2025 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోండి గృహ నిర్మాణ లబ్ధిదారులతో కమిషనర్ భావన




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని, అప్పుడే జీవితం ఆనందంగా సాగుతుందని, ఇల్లు ఉంటే పెద్ద గౌరవమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించేందుకు గాను 'మన ఇల్లు- మన గౌరవం' పేరిట కాకినాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన లబ్ధిదారుల అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన స్థలాల్లో ఎంత మంది ఇళ్లు నిర్మించుకున్నారు? ఎంత మంది నిర్మించుకోవాలి? ఎందుకు నిర్మించుకోవడం లేదు? ఇవన్నీ విషయాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే అధికారులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం అందజేసిన స్థలంలో ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణాలను చేపట్టుకోవాలని సూచించారు. పీఎంఏవై పథకం ఫేజ్-1లో ఇల్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు అందజేయగా, కాకినాడ నగరంలో మెప్మా ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల్లోని వారికి రెండు దఫాలుగా విడుదల చేసిన రూ.35 వేలతో పాటు రూ.70 వేలు రుణం కలిపి మొత్తం రూ.2.50 లక్షల మేరకు రుణం అందిందని, ఇక మిగిలిన స్వల్ప మొత్తం లబ్ధిదారుల వాటా వేసుకుని ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు. ఇల్లు ఉంటే భవిష్యత్తుకు ఓ భరోసా ఉంటుందన్నారు. ఇల్లు కట్టుకునే వారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఖర్చులు తగ్గించుకోవాలని, ముఖ్యంగా ఖరీదైన సెలఫోన్లు, పిల్లలకు ఖరీదైన బైకులు కొని ఇచ్చే బదులు ఆ డబ్బులు ఇంటి నిర్మాణానికి ఖర్చు చేసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ కమిషనర్ భావన మాట్లాడుతూ.. ఇటీవల ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ కొత్త పథకాన్ని ప్రారంభించారన్నారు. పీఎంఏవై 1.0లో మంజూరైన ఇళ్లకు సంబంధించి కేంద్రం విడుదల చేసే నిధులు మార్చి 2025 తర్వాత రావని, అందుకే లబ్ధిదారులు మార్చి నెల లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. రాబోయే ఆరు నెలల్లోనే ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. పీఎంఏవై 1.0లో స్థలాలు పొందిన వారికి 2.0లో స్థలాలు రావని స్పష్టం చేశారు. సొంత ఇల్లు అందరికీ ముఖ్యమని దీనిపై దృష్టి సారించాలన్నారు. కొమరగిరి లే అవుట్ చాలా మంచి స్థలమని, ఆ భూమి విలువ కూడా రాబోయే రోజుల్లో పెరగనుందని, అలాగే బీచ్‌కి దగ్గర ఉందని, త్వరలో బీచ్ ఆధునీకరణ పనులు కూడా జరగబోతున్నాయని లబ్ధిదారులు ఆలోచించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని తెలిపారు. కాంట్రాక్టర్లు కూడా ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారని, లబ్ధిదారులు ఆలోచించాలన్నారు. ముందుగా గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్యనారాయణ, ఈఈ వై.శ్రీనివాస్, డీఈ కేఎస్ఎన్ రెడ్డి, మెప్మా పీడీ ప్రియంవద, కాకినాడ నగరపాలక సంస్థ టీపీఆర్వో శైలజ తదితరులు గృహ నిర్మాణ లబ్ధిదారులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, గృహ నిర్మాణ సంస్థ ఏఈలు, డ్వాక్రా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం నుండి అప్పనపల్లి వరకు
# ప్రాయశ్చిత్త పాదయాత్ర




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన నేతలు ఆధ్వర్యంలో అమలాపురం నుండి అప్పనపల్లి వరకు పాదయాత్ర ప్రాయశ్చిత్త అమలాపురం వెంకన్న ఆలయం నుంచి బయలుదేరింది. జనసేన నాయకులు నల్లా శ్రీధర్ లింగోలు పండు తదితరులు నాయకత్వంలో పలువురు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మెట్ల రమణ బాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులు కల్వకొలను తాతాజీ, నల్లా స్వామి ఆర్ డి ఎస్ ప్రసాద్, కొప్పుల నాగమానస, సూర్యమోహన్, సుధ, అశెట్టి ఆది బాబు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత సంస్థకు 500 కేజీ బియ్యం

- రూ.10వేలు విరాళం అందించిన విజయ గాయత్రి స్కూలు చిన్నారులు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** విజయ గాయత్రి స్కూలు, తూరంగి విద్యార్థులు గుప్పెడు బియ్యం రూ..5/- అనే ఆలోచనతో వరద బాధితులకు అండగా నిలవాలని సేకరణ చేసి రు .15110/- మరియు 500 కేజీల బియ్యం చేయూత సంస్థకు అందించారు.. చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.ఎం.రవికుమార్ మాట్లాడుతూ చిన్నారుల్లో ఇలాంటి స్ఫూర్తివంతమైన ఆలోచన రావడం హర్షించదగ్గ విషయమని ఈ కార్యక్రమంలో భాగస్వామైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, విజయ గాయత్రి యాజమాన్యానికి అభినందనలు తెలియచేసి చిన్నారులు అందించిన బియ్యం మరియు ఆర్థిక సహకారంతో ఆపన్నులకు అంద చేయడం జరుగుతుందనీ తెలియచేశారు.

## జాబ్‌మేళాకు
## 65 మంది ఐటిఐ అభ్యర్థులు ఎంపిక



**ధవళేశ్వరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ, ప్రభుత్వ ఐ.టి.ఐ,ధవళేశ్వరం అధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగా వకాశాలు కల్పించుటకు గాను జరిగిన జాబ్ మేళా"తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరు లోని ధవళేశ్వరం ఐటిఐ ప్రాంగణంలో "జాబ్ మేళ" నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాధికారి గంటా సుధాకర్ మరియు జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐ.టి.ఐ రాధాకృష్ణన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా యని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈజాబ్ మేళాలో 7 కంపెనీలు పాల్గొన్నాయని 137మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 65 మంది ఐటిఐ అభ్యర్థులు ఎంపిక అయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హరీష్ చంద్ర ప్రసాద్ ,జిల్లా నైపుణ్యాధికారి గంటా సుధాకర్ , కన్వీనర్ ఎల్ ఆర్ ఆర్ కృష్ణన్ పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమంలో

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పి.గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండలంలోని నల్లచెరువు వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమంలో ఎమ్ ఎల్ ఏ గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అపవిత్రం చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్రే శేషు ఇంకా కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు అరెస్ట్

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా ముద్దాయిలతో పాటు మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న మరో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్ చేశామని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఎస్పీ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వీరివద్ద నుండి 24, లక్షల 99వేల రూపాయల విలువ గల చోరీ సొత్తు, మోటార్ సైకిల్ దొంగతనం కేసుల్లో 8లక్షల 90వేలు విలువ చేసే 20 మోటార్ సైకిళ్లను రికవరీ చేసినట్లు తెలిపారు. నాలుగు ఇంటి దొంగతనం నేరాలలో కాకినాడ రామకృష్ణారావుపేటకు చెందిన ఇసుక లేటి మోజేష్, రాజమహేంద్రవరం నకు చెందిన ఇసుకలేటి గాంధీ, తిపర్తి పురుషోత్తమ రామ్ కుమార్ (దొంగ బంగారం కొన్న వ్యక్తి) రూ.19 లక్షల 39వేల విలువ గల 277 గ్రాముల బంగారంను (77 గ్రాములు రికవరీ చేయాల్సి ఉంది), రూ.. 5,40,000/- విలువ గల 6 కేజీ ల వెండిని, 20 వేల మోటార్ సైకిల్ను రికవరీ చేసామన్నారు. వీరిలో ప్రధాన నిందితులు వరసకు అన్నదమ్ములు అయిన ఇసుకలేటి మోజేష్, ఇసుకలేటి గాంధీలు కాకినాడ జిల్లా, ఏలూరు జిల్లాలలో రాత్రి సమయంలో ఇంటికి బయట తాళాలు వేసి ఉన్న సదరు ఇళ్ళలోకి దూకి తలుపులు, తాళాలు బద్దలు కొట్టి దొంగతనాలు చేస్తూ సదరు దొంగిలించిన సొత్తును గాంధీకు బావ అయిన తిపర్తి పురుషోత్తమ రామ్ కుమార్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించి ఆ సొమ్ములను జల్సాలు చేసేవారన్నారు. ఇంటి దొంగతనలలో ప్రధాన ముద్దాయిలు ఏ 1, ఏ 2, ఏ 3 శనివారం రామకృష్ణారావు పేటలోని మోజేష్ ఇంటి వద్ద రాబడిన సమాచారం మేరకు గుర్తించి అరెస్ట్ చేసి వారి నుంచి దొంగిలించిన కొంత సొత్తును, మోటార్ సైకిల్ను స్వాదీన పరుచుకొని ముద్దాయిలను రిమాండ్కు పంపామన్నారు. 20 మోటార్ సైకిల్ దొంగతనలలో కాకినాడ రాగం పేటకు చెందిన కడగాల యేసు, కొయ్య వారి వీధికి చెందిన గొర్రెల దుర్గ ప్రసాద్ల వద్ద నుండి 15 కేసులలో 8 లక్షల 90వేల విలువ గల 20 మోటార్ సైకిల్లను రికవరీ చేసామన్నారు. వీరిలో ప్రధాన నిందుతులు కడగాల యేసు కాకినాడ సిటీ, రూరల్ ఏరియాలలో ఇంటి బయట తాళాలు వేసిన మోటారు సైకిళ్లను మారు తాళాలతో దొంగిలించి వాటిని కొయ్య వారి వీధికి చెందిన గొర్రెల దుర్గా ప్రసాద్ ద్వారా అమ్మి సదరు సొమ్ములను జల్సాలు చేసేవాడని ఎస్పీ చెప్పారు. మోటార్ సైకిల్ ప్రధాన ముద్దాయిలు ఏ 1, ఏ 2 లను శనివారం కొత్త కాకినాడ శివారులో అరెస్ట్ చేసి వారి నుంచి దొంగిలించిన మోటారు సైకిళ్లు రికవరీ చేసి ముద్దాయిలను రిమాండ్కు పంపడమైనదన్నారు. వీరిని పట్టుకొని రికవరీ చేయటంలో ప్రత్యేక కృషి చేసిన అడిషనల్ ఎస్పీ భాస్కర రావు, కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు, ఎస్బి డీఎస్పీ సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, క్రైమ్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, టు టౌన్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు, క్రైమ్ సబ్- ఇన్స్పెక్టర్ వినయ్ ప్రతాప్, క్రైమ్ సిబ్బంది ఏఎస్ఐ గోవిందరావు, పుల్లయ్య, ధన రాజు, హెచ్సి- చిన్న, వర్మ, సత్య మూర్తి,పీసీ- మౌళి, నాయుడు, ఐటీ కోర్ సిబ్బంది ప్రసాద్, స్వామి లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకముగా అబినందిచినారు. పోలీస్ వారి సర్వీసులను వినియోగించుకొని, నేరాలను నియంత్రించడంలో సాంకేతికతను వాడుకోవాలని సూచించారు.

# గర్భిణీలు, బాలింతలు, శిశు మరణాలను నివారించాలి

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐసిడిఎస్ సంస్థ సేవలను పొందుతున్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశు మరణాలను సమూలంగా నివారించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. 02.10.1975 న ఐసిడిఎస్ సంస్థ ఏర్పడినప్పటి నుంచీ ఉన్న అన్ని సేవలనూ అందిచాలని, లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలని ఆమె ఆదేశించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల ఐసిడిఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "పోషకాహార మాసోత్సవాల్లో" భాగంగా ప్రత్తిపాడు లయన్స్ క్లబ్‌లో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, శిశువులకు అన్న ప్రాసన కార్య క్రమాలను శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా మణులను ఉద్దేశించి ఎమ్మెల్యే సత్య ప్రభ తన సందేశాన్ని అందించారు. తగు జాగ్రత్తలను తీసుకుంటూ మాతా, శిశు మరణాలను నివారించాలని, 2 నుండి 6 ఏళ్ళ పిల్లల్లో, గర్భవతులు, బాలింతల్లో పోషణ ఆరోగ్య స్థాయిలను మెరుగు పరచాలని, 3.3 నుండి 6 ఏళ్ళ పిల్లల్లో శారీరిక, మానసిక, సాంఘిక, అభివృద్ధిని కలిగించాలని, 1,000 రోజుల సంరక్షణలో భాగంగా గర్భవతిగా, బాలింతగా ఉన్న స్త్రీ పోషణ, ఆరోగ్య స్థితికి కుటుంబం సభ్యులు బాధ్యతగా చూసుకునే విధంగా కౌన్సెలింగును గృహ సందర్శనలు ద్వారా తెలపాలని, అలాగే మాతా, శిశు అభివృద్ధికి ప్రభుత్వంలోని ఇతర శాఖలను కూడా సమన్వయం చేసుకోవాలనే లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనుబంధ పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని, వ్యాధి నిరోధక టీకాలు, పోషణ ఆరోగ్య విద్య, సలహాలు సంప్రదింపులు, ఆరోగ్య పరీక్షలు వంటి సేవలను కూడా అందించాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశించారు. పిల్లలు, తల్లుల సమగ్ర అభివృద్ధి కోసం, తల్లుల సాధికారత కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ ఐసిడిఎస్ పథకాన్ని ప్రారంబించిందని అన్నారు. పోషకాహారం అందించడం, పూర్వ ప్రాథమిక విద్య, సామాజిక భద్రత కల్పించడం ఐసీడిఎస్ సంస్థ ప్రధాన విధులు అన్నారు. అంగన్వాడీ లబ్దిదారులకు అందిచ వలసిన పోషకాహార విలువలపై కూడా అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం గర్భిణీ స్త్రీల శిరస్సులకు కిరీటాలను అమర్చి, చెంపలకు ఎమ్మెల్యే పసుపు రాసి, నుదుటిన కుంకుమ బొట్టు పెట్టి, ఐసిడిఎస్ సంస్థ సమకూర్చిన పండ్లు, స్వీట్లు, రవికె, ఆకు, వక్కలను బహూకరించి సామూహిక సీమంతాలను ఎమ్మెల్యే నిర్వహించారు. అలాగే చిన్నారులకు సామూహిక అన్న ప్రాసనలో భాగంగా చిన్నారుల నోటికి చెంచాతో అన్నాన్ని అందించి అన్నాన్ని ముట్టించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆహూతులకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలాధీశుడు గొల్లపల్లి నరసింహం (బుజ్జి), జిల్లా భారతీయ జనతాపార్టీ అనుబంధ సంస్థ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సింగిలిదేవి సత్తిరాజు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు, పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, ఎన్.డి.ఏ. శ్రేణులు, పాల్గొన్నారు.

## వర్తకుల శ్రేయస్సు, అభివృద్ధి కోసం
# చాంబర్‌ను నడిపాలి

- నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- రాజమండ్రిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రీవం
- కూటమి ఆశయానికి మాజీ అధ్యక్షులు సహకరం
- ఇకపై ఏం నిర్ణయమైనా చాంబర్ పాలకవర్గానిదే అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- ఏకగ్రీవానికి కృషిచేసిన ఎమ్మెల్యే వాసుకు కూటమి నాయకులు, వర్తకుల అభినందనలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వర్తకులు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మక రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ పాలకవర్గం ఏకగ్రీవం అయ్యేందుకు కూటమి తరుపున తమ వంతు కృషి చేశామని, దీనికి మాజీ అధ్యక్షులు కూడా పెద్ద మనసుతో సహకరించారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చాంబర్ పాలకవర్గం,కూటమి నాయకులతో కలిసి తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మీడియాతో మాట్లాడారు. వర్తకుల ఎన్నికల్లో రాజకీయ జోక్యం అవసరం లేదని, అయితే రాజమండ్రిలో గత ఐదేళ్ళ కాలంలో దౌర్భాగ్యకర రాజకీయాలు నడిచాయని విమర్శించారు. వర్తకుల శ్రేయస్సు కోసం ఎన్డీయే కూటమి ఆలోచనచేస్తే చాంబర్ మాజీ అధ్యక్షులు పెద్ద మనసుతో ముందుకు వచ్చి పోటీ లేకుండా, చాంబర్ కు అనవసర ఎన్నికల ఖర్చు లేకుండా చూసేందుకు ఏకగ్రీవం అయ్యేలా సహకరించారని తెలిపారు.తవ్వా రాజా ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడానికి అందరూ సహకరించారని సంతోషం వ్యక్తం చేశారు. ఇదంతా చాలా పద్ధతిగా జరిగిందన్నారు. ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక తప్పదనిపించిందని, పోటీలో ఉన్న వ్యక్తితో మాట్లాడితే నామాట మీద గౌరవంతో పోటి నుంచి తప్పుకున్నారన్నారు. కూటమిపాత్ర పూర్తయిందని, ఇక తవ్వా రాజా ప్యానెల్ రాజకీయాలకు అతీతంగా, వర్తకుల అభివృద్ధి, శ్రేయస్సు కోసం చాంబర్ ను నడిపించి అందరి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించారు. వర్తకులకు ఏ సమస్యవచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. జనసేన సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పేరుగాంచిన రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రీవం కావడం ఆషామాషీ కాదని అయితే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దానిని సాధించారని అభినందనలు తెలిపారు. జనసేన, బీజేపీ కూడా సంతృప్తిగా ఉన్నాయన్నారు. రానున్న గోదావరి పుష్కరాల్లో వర్తకుల సేవలు రాజమండ్రికి చాల అవసరమని ఆయన అన్నారు. ఇకపై రాజకీయాలకు సంబంధం లేకుండా ఏ సమస్య వచ్చినా వర్తకులే పరిష్కారించుకోవాలని అనుశ్రీ సత్యనారాయణ చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు మాట్లాడుతూ రాజమండ్రిలో ఇది నూతన ఒరవడి అని, ఏకగ్రీవానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు, ఏకగ్రీవంగా ఎన్నికైన తవ్వా రాజా ప్యానెల్ కు అభినందనలు చెబుతున్నామన్నారు. జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రీవం కావడం శుభ పరిణామమని, ఇకముందు కూడా అన్ని విషయాల్లో ఇలాగే ముందుకు వెళ్ళాలని దత్తు కోరారు.చాంబర్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు మాట్లాడుతూ వర్తకులంతా భవిష్యత్ లోను ఐక్యంగా ఇదే బాటలో నడవాలని కోరారు. చాంబర్ నూతన అధ్యక్షుడు తవ్వా రాజా మాట్లాడుతూ సామరస్యంగా వ్యవహరించి ప్యానెల్ ఏకగ్రీవం కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో ఒంటెద్దు సూరిబాబు, ఇయ్యపు మురళీధర్, ఆకుల శ్రీనివాస్,తోట లక్ష్మినారాయణ (కన్నా),అల్లంకి నాగేశ్వరరావు (బి10), భేరూలాల్ జైన్, దొండపాటి జయసింహ, యెక్కల వీర నాగేశ్వరరావు, మండవల్లి సత్యనారాయణమూర్తి, కొండ్రెడ్డి సత్యనారాయణ మూర్తి, మునగ రమేష్, సలాది సుబ్రహ్మణ్యం, తాడి సత్యనారాయణ, ఇన్నమూరి ప్రదీప్, ఉప్పులూరి బ్రహ్మాజీ, పామర్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పులవర్తి వీర వెంకటేశ్వరరావు (వెంకటేష్), కుంచే దుర్గాప్రసాద్, కొల్లేపల్లి సుభాష్, గునిశెట్టి విజయ్ కిరణ్, పచ్చి గోళ్ళ సురేష్, కొయ్యాన కుమారి, గ్రంధి బ్రహ్మానందం(రాజా) పాల్గొన్నారు.

# మోక్షజ్ఞ మూవీ ఫస్ట్ అప్‌డేట్..!



నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ మొదటి సినిమా కన్ఫర్మ్ అయింది. హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ డం దక్కించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ సినిమా రాబోతున్న విషయం తెల్సిందే. మోక్షజ్ఞ బర్త్ డే సందర్భంగా ఇటీవల ఆ విషయాన్ని ప్రకటించారు. అంతే కాకుండా మోక్షజ్ఞ తాజా లుక్ ను సైతం రివీల్ చేయడంతో ఫ్యాన్స్ పిచ్చెక్కి పోతున్నారు. ఎప్పుడెప్పుడు సినిమా ప్రారంభం అవుతుంది, సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది అంటూ ఎదురు చూస్తున్నారు. మోక్షజ్ఞ తో ప్రశాంత్ వర్మ సినిమా మొదలు కావడానికి కాస్త ఎక్కువ సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం మోక్షజ్ఞ సినిమా కోసం ప్రశాంత్ వర్మ స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నాడట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మోక్షజ్ఞ ను ఒక రొమాంటిక్ హీరో గా క్యూట్ లుక్ తో చూపించ బోతు న్నాడట. ప్రశాంత్ వర్మ ఇప్పటి వరకు తన సినిమాల్లో హీరోలను కాస్త రఫ్‌గా చూపించాడు. కానీ మోక్షజ్ఞ మొదటి సినిమాలో మాత్రం చాలా కూల్ అండ్ రొమాంటిక్ లుక్ లో చూపించ బోతున్నాడట. సాధా రణంగా అయితే నందమూరి ఫ్యాన్స్ అంతా మోక్షజ్ఞ ను మాస్ అవతార్ లో చూడాలి అను కుంటున్నారు. కానీ ప్రశాంత్ వర్మ ఏం చేసినా కొత్తగా, హిట్ అయ్యేలా చేస్తాడు కనుక క్యూట్ లుక్ లో చూపించినా పర్వా లేదు అంటున్నారు.

హనుమాన్ సినిమా తర్వాత జై హనుమాన్ ను ప్రకటించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇప్పటికే ఆ సినిమా పనులతో బిజీగా ఉన్నాడు. మధ్య లో మోక్షజ్ఞ సినిమాను అనౌన్స్ చేయడం జరిగింది. దాంతో రెండు సినిమాలు సమాంతరంగా చేస్తు న్నట్లుగా వార్తలు వస్తు న్నాయి. ఈ మధ్య కాలంలో ఏ దర్శకుడు సైతం అలా రెండు సినిమాలను ఒకే సారి చేస్తున్న దాఖలాలు లేవు. కానీ ప్రశాంత్ వర్మ మాత్రం అలానే చేస్తు న్నాడు.

సినీ వాయిస్ CINEMA

# 700 మందితో నేషనల్ క్రష్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో పలు సినిమాల్లో నటిస్తోంది. హిందీలో ఈమె చేసిన యానిమల్ సూపర్ హిట్ అవ్వడంతో అక్కడ మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతానికి ఈ అమ్మడు బాలీవుడ్ యంగ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ హీరోగా రూపొందుతున్న చావా సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా కోసం రష్మిక మందన్న ఇతర సినిమాలతో పోల్చితే కాస్త ఎక్కువ టైం స్పెండ్ చేయడంతో పాటు, ఎక్కువ కష్టపడుతుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. చావా సినిమా రష్మిక కెరీర్ లో చాలా స్పెషల్ మూవీ అనే టాక్ సైతం వినిపిస్తుంది.

తాజాగా చావా సినిమా గురించిన మరో ఆసక్తికర వార్త ఒకటి సోషల్ మీడియాలో వినిపిస్తుంది. సినిమా కోసం రష్మిక మందన్న పై భారీ బడ్జెట్ తో ఒక పాట ను షూట్ చేశారట. బాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇటీవల ఏకంగా 700 మంది డాన్సర్స్ తో రష్మిక మందన్న ఆ భారీ సాంగ్ ను చేసిందట. రష్మిక అంత మంది తో కలిసి చేసిన డాన్స్ సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఆ పాటలో రష్మిక మందన్న మునుపు ఎప్పుడు లేని విధంగా చాలా అందంగా కనిపించడం తో పాటు, చాలా ఎనర్జిటిక్ గా డాన్స్ చేసినట్లు సమాచారం అందుతోంది. చావా సినిమా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందుతోంది. విక్కీ కౌశల్ హీరోగా ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో చావా సినిమా అత్యధిక బడ్జెట్ సినిమాగా వార్తలు వస్తున్నాయి. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ దక్కించుకుంటున్న విక్కీ కౌశల్ మరో భారీ విజయాన్ని ఈ సినిమాతో దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నా కూతురు ఎప్పుడూ నాతోనే..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ ఇటీవల హాజరు అవుతున్న ప్రతి పబ్లిక్ ఈవెంట్ లలో, పార్టీలలో, అవార్డ్ వేడుకల్లో తన కూతురు ఆరాధ్య తో కలిసి కనిపిస్తున్న విషయం తెల్సిందే. ఆరాధ్య మొన్నటి వరకు చిన్న పాపగా అనిపించింది. కానీ ఇప్పుడు పెద్ద అమ్మాయిగా మారింది. త్వరలోనే ఆరాధ్య హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తుందా అన్నట్లుగా ఆమె కనిపిస్తుంది. అంతే కాకుండా తల్లి చాటు పిల్లలా కాకుండా ప్రత్యేకంగా ఆరాధ్య కనిపిస్తూ మీడియా అటెన్షన్ ను దక్కించుకుంటుంది. తాజాగా ఐఫా వేడుకల్లోనూ ఐశ్వర్య రాయ్ తన కూతురు ఆరాధ్య తో పాల్గొ నడం అందరి దృష్టిని ఆకర్షించింది. దుబాయ్ లో జరిగిన ఐఫా వేడుకల్లో పాల్గొన్న ఐశ్వర్య రాయ్ పొన్నియన్ సెల్వన్ సినిమాలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను అవార్డును దక్కించుకుంది. ఆ అవార్డును అందుకునేందుకు ఆరాధ్య తో ఐశ్వర్య రాయ్ దుబాయ్ వెళ్లడం జరిగింది. అక్కడ మీడియాతో ఐశ్వర్య రాయ్ మాట్లాడిన సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. మీడియా వారు.. ఆరాధ్య ఎప్పుడూ మీతోనే ఉంటుంది, మీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటూ ఉన్నట్లుంది కదా అంటూ ప్రశ్నించగా ఐశ్వర్య రాయ్ స్పందిస్తూ... తను నా కూతురు, ఎల్లప్పుడూ నాతోనే ఉంటుంది అంటూ వ్యాఖ్యలు చేసి అందరి నోరు మూయించారు. ఐఫా వేడుకల్లో ఎప్పటిలాగే అందమైన రూపంతో, అంతకు మించిన బెస్ట్ ఔట్ ఫిట్ లో ఐశ్వర్యరాయ్ కనిపించింది. ఆరాధ్య సైతం చాలా చక్కనైన ఔట్ ఫిట్ లో సింపుల్ అండ్ స్వీట్ అన్నట్లుగా ఫ్యాన్స్ తో ప్రశంసలు దక్కించుకుంది. ముందు ముందు ఇలాంటి అందాన్ని తల్లి మాదిరిగా మెయింటెన్ చేస్తే కచ్చితంగా బాలీవుడ్ లో రాబోయే రోజుల్లో కాబోయే స్టార్ హీరోయిన్ గా నిలవడం ఖాయం అనే అభిప్రాయాన్ని చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఆరాధ్య కు సినిమాలపై ఆసక్తి ఉందా? లేదా? అనే విషయమై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత అయితే రాలేదు. ఐశ్వర్య రాయ్ మాత్రమే కాకుండా ఆరాధ్య తండ్రి అభిషేక్ బచ్చన్, తాత అమితాబ్ బచ్చన్ లు సైతం సినిమా ఇండస్ట్రీలో ఉన్నారు. కనుక ఆరాధ్య సహజంగానే ఇండస్ట్రీ వైపు ఆకర్షితురాలు అయ్యే అవకాశం ఉంది. త్వరలోనే ఆమె ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అంటూ చాలా మంది నమ్మకంగా చెబుతున్నారు. అయితే ఆమె మాత్రం ఆసక్తి ఉన్నట్లు ఎక్కడ అధికారికంగా ప్రకటన చేయలేదు. ఐశ్వర్య రాయ్ సైతం కూతురు ఫ్యూచర్ గురించి ఎక్కడా మాట్లాడిందే లేదు.

## వెదురుపాకలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పడి పూజ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలం వెదురుపాక గ్రామంలో గురుస్వామి బండారు వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తిని గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అరటి మండపాలతో మందిరాన్ని ఏర్పాటు చేసి గణపతి ఆవాహయామి, సుబ్రహ్మణ్య నామావాలి, కనకదుర్గ అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, అష్టోత్తర శతనామావళితో ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెదురుపాక సావారం గురు స్వామి నౌడు త్రిమూర్తులు, బిక్కవోలు మండలం పందలపాక గురుస్వామి తుమురు రమణ, అనపర్తి మండలం మహేంద్రవాడ గురు స్వామి శ్రీరాములు, గుత్తుల ప్రసాద్ స్వాములకు సన్మాన కార్యక్రమాన్ని గురుస్వామి బండార వెంకటరమణ నిర్వహించారు. అనంతరం స్వామివారి 18 మెట్ల పడిపూజ కార్యక్రమం నిర్వహించి, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలకు కూడా పాల్గొని తీర్థ ప్రసాదాలను సేకరించారు.

## 113 వారం సాయిప్రియ సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజ కవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 113 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 1.30 గంటల మధ్య మొత్తం 750 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

## సొసైటీలో త్వరలో రైతునేస్తం రుణాలు

### సుబ్బారావు



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** బూరుగుపూడి సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాల్లో రైతులకు త్వరలో రైతునేస్తం రుణాలు మంజూరు చేస్తామని సొసైటీ ప్రత్యేక అధికారి కే సుబ్బారావు అన్నారు. శనివారం బూరుగుపూడి సొసైటీ ఆవరణలో సీఈవో సుదర్శన్ రావు ఆధ్వర్యంలో సొసైటీ సర్వజన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీ లావాదేవీలు 18.53 కోట్లు ఉందన్నారు. రైతుల నుండి ఆశించిన రీతిలో రికవరీ లేకపోవడంతో కొత్త రుణాలు మంజూరులో జాప్యం జరుగుతుందన్నారు. 2024 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు జమ ఖర్చులను సంఘ సభ్యులకు వివరించారు. అనంతరం సీఈఓ సుదర్శన్ రావు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 250 మంది రైతులు గాను సుమారు 3.75 కోట్ల రూపాయలు రికవరీ చేయవలసి ఉందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ఆడిట్ పూర్తయిందన్నారు. త్వరలో "రైతునేస్తం" కింద ఎకరానికి 8 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేస్తామని, దీని మీద వడ్డీ 13% ఉంటుందని పది వాయిదాలలో అసలు, వడ్డీ తీర్చవలసి ఉంటుందన్నారు. 1.75 కోట్ల రూపాయలు రైతులకు క్రాప్ లోను రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం సొసైటీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు కంప్యూటర్ కు అనుసంధానం చేస్తున్నామని తద్వారా రైతులకు త్వరలో మరిన్ని మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు బుడ్డిగా సత్యనారాయణ, గజ్జల వెంకటేశ్వరరావు, మంచాల చుక్కయ్య, బుల్లెద్దుపాలెం కొండలరావు, అడపా సూర్యచంద్రం సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాజకీయ లబ్ది కోసమే తిరుపతి లడ్డు అపవిత్రం చేశారు



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆల యం వద్ద తిరుమల పవిత్రతను స్వామి వారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వర స్వామి వైభవాన్ని,టిటిడి పేరు ప్రఖ్యా తులను, వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డు పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగని దానిని, జరిగినట్టుగా, ఆ కల్తి ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్య మంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వెంకటేశ్వర స్వామి విశిష్టతను అప విత్రం చేసినందుకు, చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసినందుకు మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వ ర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు.

అనంతరం పత్రిక విలేకరులతో సమా వేశం అయ్యారు. ఈకార్య క్రమంలో వైఎస్ ఆర్సిపి జడ్పి టిసిలు, మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపీపీలు, వైస్ చైర్ పర్సన్ లు, వైఎస్ఆర్సిపి వివిధ ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఎంపీ టీసీలు, వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

### వరద బాధితులను ఆదుకోవడం మన బాధ్యత - 500 మందికి దుప్పట్లు, చీరలు పంపిణీ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవడం మన బాధ్యత అని, బుడమేరు ప్రళయ విలయతాండవం చేసి విజయ వాడ ప్రజలను అతలాకుతలం చేసిన వరద ప్రాంతాల్లో నిరాశ్రయులకు సహ కారం అందించేలా సహకరించాలని పసలపూడి గ్రామానికి చెందిన డి.ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ పిలుపుమేరకు కొంత మంది దాతలు దాతృత్వంతో ముందుకు వచ్చి దుప్పట్లు, చీరలు, లుంగీలు, తువాళ్లు మొదలగు దుస్తులు వరద బీభత్సంతో పలు ప్రాంతాల్లోని ఇల్లు ముంపుకు గురి అయ్యి ఇళ్లలో ఉన్న నిత్యవసరాలు తడవ డంతో నిరాశ్రయులైన బాధిత కుటం బాలకు దాతల సహకారంతో అంద జేశారు. వివరాల్లోనికి వెళితే మండలంలో పసలపూడి నుండి డి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు మహిళలు శుక్రవారం రోజున విజయవాడకు దుస్తులు తీసుకొని వెళ్లి అక్కడ నిరాశ్రయులైన 500 మంది బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. దాతృత్వంతో ముందుకు వచ్చి నిరాశ్ర యులకు సహకారం అందించిన దాతలకు ధన్యవా దములు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు.. వి విష్ణుకుమారి డి. ఆదిలక్ష్మి, సత్య, సత్య (వెదురుపాక), కుమారి, పుష్ప, భారతి, రాధ (తన వంతు సహాయం) అందజేశారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmanagraharam?, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com